Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 12

మంగళవారం, 11 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తుపాకీ గురిపెట్టి 25 కోట్ల నగలు చోరీ!



పట్నా, మార్చి 10: బిహార్‌లో దోపి డీ దొంగలు బీభత్సం సృష్టించారు. ఆరాలోని తనిష్క్ షోరూంను సిబ్బంది ఎప్పటిలాగే సోమవారం ఉదయం 10 గంటలకు తెరిచారు. కాసేపటికే కొంతమంది దుండగులు ముఖాలకు హెల్మెట్, మంకీ క్యాప్‌లు ధరించి తుపాకులతో లోనికి ప్రవేశించారు. సెక్యూరిటీ వద్ద ఉన్న తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. వారివద్ద ఉన్న ఆయుధాలతో సిబ్బందిని బెదిరించి షోరూంలోని రూ.25 కోట్ల నగలను అపహరించారు. అడ్డువచ్చిన ఒక సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. సమాచారం అం దుకున్న పోలీసులు ఘటనా స్థలికి చే రుకోగా అప్పటికే నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అయితే నిందితులను వెంబడించిన పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్ద రు నిందితులకు గాయాలయ్యాయి.

> అఖిలపక్ష సమావేశానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండికూడా రాలేదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బాధపడుతారని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించడం లేదు. ఆర్ఆర్ఆర్‌కు అడ్డుపడుతున్నది బీజేపీ ఎంపీలు ఈటల, లక్ష్మణ్‌లే.. కేసీఆర్ ఓ చెల్లని రూపాయి, ఆయన గురించి మాట్లాడటం వృథా.
>
> - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# చర్చకు సిద్ధమా?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

అధిక నిధులు తీసుకొచ్చినట్లు నిరూపిస్తే సన్మానం చేస్తా

కేసీఆర్‌ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చాం

నిధుల కోసం ఢిల్లీకి 39సార్లు కాదు.. 99 సార్లయినా వెళతా..

అవసరమైతే ఢిల్లీలో దీక్ష చేయడానికైనా సిద్ధం

ట్రిపుల్ఆర్‌ను పూర్తిచేయాల్సిన బాధ్యత కేంద్రానిదే

మీడియాతో చిట్ చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


హైదరాబాద్, మార్చి 10: తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చర్చకు సిద్ధమా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. కేంద్రం ఇచ్చిన నిధులపై కిషన్‌రెడ్డి చర్చకు వస్తే.. తను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం నుంచి ఎన్ని పన్నులు కట్టాం, వాళ్లు ఎన్ని నిధులు ఇచ్చారో లెక్క తేలుద్దామని, ఒక వేళ కేంద్రం నుంచి అధిక నిధులు వచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తామని సీఎం అన్నారు. సోమవారం సీఎల్పీ కార్యాలయంలో రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం 39 సార్లు కాదు.. 99 సార్లు ఢిల్లీకి వెళ్తామన్నారు. అవసరమైతే నిధుల కోసం ఢిల్లీతో దీక్ష చేయడానికి కూడా సిద్ధమేనని సీఎం వెల్లడించారు.



'ఆర్ఆర్ఆర్ భూసేకరణ చేపట్టవద్దని ఓ వైపు బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్ ఆందోళనలు చేస్తూ అడ్డుపడుతూ.. మళ్లీ వాళ్లే భూసేకరణ చేయట్లేదని విమర్శిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే. రింగ్ ఉంటేనే రింగ్ రోడ్డు అంటారు. సగం పూర్తిచేసిన వాటిని రింగ్ రోడ్డు ఎలా అంటారు? ప్రధాని మోదీ రీజినల్ రింగ్ రోడ్డు ఇస్తున్నాం అన్నారు. మరి ఆ రింగ్ రోడ్డు ఎక్కడ ఉంది? కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అఖిలపక్షాన్ని ఆహ్వానిస్తే బీజేపీ నాయకులు ఎందుకు డుమ్మా కొట్టారు? కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ సమావేశానికి కిష న్ రెడ్డి ఎందుకు రాలేదు? మోదీ బుల్లెట్ ట్రైన్ గుజరాత్‌కి ఇచ్చారు.. తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు? రేవంత్‌రెడ్డి వచ్చాకే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వచ్చింది' అని రేవంత్‌రెడ్డి వివరించారు. అఖిలపక్ష సమావేశానికి పిలి స్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండికూడా రాలేదని, కేసీఆర్ బాధపడుతారని

మిగతా 2వ పేజీలో ⏭

# ప్రణయ్ హంతకుడికి ఉరి



## నల్లగొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు

న్యాయమూర్తి రోజారమణి తీర్పును స్వాగతించిన న్యాయవాదులు

తుది తీర్పు నేపథ్యంలో కోర్టు వద్ద భారీ పోలీసు బందోబస్తు

చర్లపల్లి జైలుకు ఉరిశిక్షపడిన సుభాష్‌శర్మ.. ఆరుగురికి యావజ్జీవం




తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ జిల్లా స్పెషల్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టు సంచలన తీర్పు నిచ్చింది. ఈ కేసులో ఏ-2 నిందితుడు సుభాష్‌శర్మకు ఉరిశిక్ష, మిగిలిన ఆరుగురికి యావజ్జీవ శిక్ష ఖరారుచేస్తూ సోమవారం న్యాయమూర్తి రోజారమణి తీర్పు వెలువరించారు.

నల్లగొండ, మార్చి 10: మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రణయ్, అమృత 2018 జనవరిలో కులాంతర వివాహం చేసుకున్నారు. అమృత కుటుంబానికి ఈ వివాహం ఇష్టంలేకపోవడంతో ఇరు కుటుంబాల మధ్య వివాదం తలెత్తింది. ఈ క్రమంలో పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. అమృత మేజర్ కావడంతో ప్రణయ్‌తోనే ఉంటానని పోలీసుల సమక్షంలో చెప్పింది. అమృత కులాంతర వివాహం చేసుకోవడం ఇష్టంలేని ఆమె తండ్రి మారుతీరావు 2018 సెప్టెంబర్ 18న సుపారీ గ్యాంగ్ సాయంతో అమృతతో కలిసి దవాఖానకు వెళ్లి వస్తున్న ప్రణయ్‌ను దారుణంగా హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టి 8 మందిపై కేసులు నమోదుచేసి దాదాపు 9 నెలలు శ్రమించి 1600 పేజీల ఛార్జిషీటు దాఖలు చేశారు. దాదాపు ఐదేండ్లపాటు విచారణ కొనసాగగా.. ఇటీవలే వాదనలు ముగియడంతో న్యాయమూర్తి తుది తీర్పు చెప్పారు. హత్య కేసులో ఏ-1గా ఉన్న మారుతీరావు (అమృత తండ్రి) కేసు విచారణ కొనసాగుతుండగానే 2020 విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఏ-2 సుభాష్‌శర్మ, ఏ-3 అస్ఘర్ అలీ, – మిగతా 2వ పేజీలో



ఏ–3 అస్ఘర్ అలీ | ఏ–4 అబ్దుల్ బారీ | ఏ–5 కరీం | ఏ–6 శ్రావణ్‌కుమార్ | ఏ–7 శివ | ఏ–8 నిజాం


## గ్రూప్-1 ఫలితాలు

వెబ్‌సైట్‌లో మార్కుల వివరాలు.. రీకౌంటింగ్‌కు అవకాశం

ఒక్కో పేపర్‌కు రూ.వెయ్యి చొప్పున ఫీజు

అభ్యంతరాల స్వీకరణ తర్వాత 1:2 జాబితా విడుదల

20లోపు అన్ని పోటీపరీక్షల ఫలితాలు.. నేడు గ్రూప్-2 ..



హైదరాబాద్, మార్చి 10: తెలంగాణ గ్రూప్–1 ఫలితాలు విడుదలయ్యాయి. 563 గ్రూప్1 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ పరీక్ష ప్రొవిజనల్ మార్కుల వివరాలను టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం సోమవా రం నాంపల్లిలోని కార్యాలయంలో విడుదల చేశారు. టీజీపీఎస్సీ తొలుత ప్రకటిం చిన షెడ్యూల్ ప్రకారమే ఫలితాలను విడుదల చేసింది. ఈ పరీక్షలో అభ్యర్థులు పొందిన ప్రాథమిక మార్కుల వివరాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. గతేడాది జరిగిన గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు 21,093 హాజరయ్యారు. అభ్యర్థులు తమ టీజీపీఎస్సీ ఐడీ, మెయిన్స్ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి పేపర్ల వారీగా మార్కుల వివరాలను పొందవచ్చని అధికారులు తెలిపారు. గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఏడు పేపర్లుగా నిర్వహించి న ఈ పరీక్ష వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు మార్కుల వివరాలను తాజాగా అభ్యర్థుల లాగిన్‌లలో అం దుబాటులో – మిగతా 2వ పేజీలో

# మండలికి 11 నామినేషన్లు

కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్

సీపీఐ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం

బీఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజ్ శ్రవణ్..

స్వతంత్ర అభ్యర్థులుగా మరో ఆరుగురు



హైదరాబాద్, మార్చి 10: ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మె ల్సీ స్థానాలకు గాను కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజ్ శ్రావణ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో అసెంబ్లీ ప్రాంగణం మొత్తం కోలాహలంగా మారింది. కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థులకు మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజ నర్సింహ, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, బీర్ల అయిలయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఇక బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజ్ శ్రావణ్ నామినేషన్ కార్యక్రమానికి ఆ పార్టీ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావుతో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్ పార్టీకి నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు, బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ స్థానం దక్కనుంది. ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవ సరం ఉంటుంది, కాగా, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి 39 మంది ఎమ్మెల్యేలు గెలవగా.. వారిలో 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఆ పార్టీకి రెండో అభ్యర్థిని నిలబెట్టే అవకాశం లేకుండా పోయింది. ఇక కాంగ్రెస్ పార్టీకి 64 మంది ఎమ్మెల్యేలు, సీపీఐకి ఒక ఎమ్మెల్యే విజయం సాధించిన విషయం తెలిసిందే. బీజేపీ నుంచి 8 మంది, ఎంఐఎం పార్టీకి ఏడుగురు ఎమ్మెల్యేలే ఉండటంతో ఎన్నికకు దూరంగా ఉన్నాయి.

### ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు..

ఎమ్మెల్సీగా స్వతంత్ర అభ్యర్థులుగా ఆరుగురు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో కంటే సాయన్న, చంద్రశేఖర్ చాలిక, జాజుల భాస్కర్, బోగ తిలక్, శ్రీకాంత్ సిలివేరు, బోయరాజు కోయల్కర్ ఉన్నారు.

### ప్రజలు ఇచ్చిన గుర్తింపు: దయాకర్

ఎమ్మెల్సీగా తనకు అవకాశం రావడంతో చాలా మంది వాళ్ల బిడ్డలకు పదవీ వచ్చినట్లుగానే ఆనందపడుతున్నారని – మిగతా 2వ పేజీలో

## వేలకోట్ల టీడీఆర్ కుంభకోణానికి కుట్ర!

నలుగురు బ్రోకర్లతో సీఎం రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారు

మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, మార్చి 10: వేల కోట్ల రూపాయల టీడీఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) స్కామ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని, నలుగురు బ్రోకర్లతో.. వేలకోట్ల స్కామ్ చేసేందుకు తిరుగుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట ఢిల్లీలో నడవడం లేదని విమర్శించారు. ఢిల్లీలో ఆయనది నడవకున్నా.. పైసలు మాత్రం బాగానే సంపా దిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారని రాహుల్‌గాంధీ అన్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా.. పూర్తిస్థాయి మంత్రివర్గం లేదని తెలిపారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీలో మీడియాతో సోమవారం కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యా ఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో టీడీఆర్ తీసుకొచ్చామని తెలిపారు. జీహెచ్ఎంసీలో 400 ఎకరాల భూమిని టీడీఆర్ ద్వా రా సేకరించామని చెప్పారు. అయితే రేవంత్‌రెడ్డి కొత్త తరహా దోపిడీకి పాల్పడు తున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి వెనుక నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని, టీడీఆర్ ఎక్కడ – 2వ పేజీలో

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 11 మార్చి, 2025

# ప్రణయ్ హంతకుడికి ఉరి

(మొదటి పేజీ తరువాయి)

ఏ-4 అబ్దుల్ బా రీ, ఏ-5 కరీం, ఏ-6 శ్రవణ్‌కుమార్, ఏ-7 శివ, ఏ-8 నిజాం నిందితులుగా ఉన్నారు. వీరిలో సుభాష్‌శర్మకు బెయిల్ రాకపోవడంతో జైలులోనే ఉంటుండగా.. అస్గర్ అలీ మరో కేసులో సబర్మతి జైలులో ఉన్నాడు. మిలిగిన ఐదుగురు బెయిల్‌పై బయటకు వచ్చి విచారణకు హాజరవుతున్నారు.

**కన్నీటిపర్యంతమైన అమృత చిన్నమ్మ, సోదరి..**

ఈ కేసులో ఏ-6 నిందితుడిగా ఉన్న మారుతీరావు సోదరుడు తిరునగరి శ్రవణ్‌కుమార్‌కు కోర్టు యావజ్జీవ శిక్ష విధించడం తో అతడి భార్య, కుమార్తె కోర్టు ఎదుట కన్నీంటి పర్యంతమయ్యారు. శ్రవణ్‌కుమార్ ఏ తప్పూ చేయకున్నా పోలీసులు తెల్ల పేపర్‌పై సంతకాలు పెట్టించుకొని అన్యాయంగా కేసులో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు సర్ది చెప్పే ప్రయత్నంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు వారికి నచ్చజెప్పి కారులో ఎక్కించి బయటకు పంపారు.

**హైకోర్టుకు వెళ్లినా లాభం ఉండదు : హైడ్రా కమిషనర్**

ప్రణయ్ హత్య కేసు తీర్పుపై హైడ్రా కమిషనర్, నాటి నల్లగొండ ఎస్పీగా పనిచేసిన రంగనాథ్ స్పందించారు. ఈ కేసులో హైకోర్టుకు వెళ్లినా న్యాయపరంగా పెద్దగా మార్పు ఉండదన్న అభిప్రాయం వెలిబుచ్చారు. అం త పకడ్బందీగా ఈ కేసులో 1600 పేజీల ఛార్జిషీట్ వేశామని తెలిపారు. విచారణ సమయంలోనే పోలీసులపై కొందరు నిరాధార ఆరోపణలు చేసినా తాము పట్టించుకోలేదని తెలిపారు. నిజాలు నిలకడగా తెలుస్తాయన్న సమ్మకంతో ముందుకు సాగామని చెప్పారు. ఈ కేసు టీనేజ్ యువతకు, వారి తల్లిదండ్రులకు ఓ గుణపాఠమని రంగనాథ్ పేర్కొన్నారు.

**తీర్పుతో నేరస్తులకు కనువిప్పు కలగాలి : ప్రణయ్ తండ్రి బాలస్వామి**



ప్రణయ్ హత్య కేసు తుది తీర్పు నేపథ్యంలో మిర్యాలగూడలో ప్రణయ్ సమాధి వద్ద అతడి తల్లిదండ్రులు బాలస్వామి, ప్రేమలత, భార్య అమృత కుటుంబీకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలస్వామి కోర్టు తీర్పుపై స్పందించారు. ఈ తీర్పుతో నేర ప్రవృత్తి ఉన్నవారిలో మార్పురావాలని ఆక్షాంక్షించారు. పరువు హత్యలు ఇకపై జరగొద్దని ఆకాంక్షించారు. ప్రణయ్ హత్యతో తాము సర్వం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

# మండలికి 11 నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

తాను చేసిన సేవలకు ప్రజలు ఇచ్చిన గుర్తింపుగా భావిస్తున్నట్లు దయాకర్ అన్నారు.

**పార్టీ కోసం పనిచేస్తే అవకాశం దక్కుతుంది : విజయశాంతి**

ఒక ఆలోచన, ముందుచూపుతోనే రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నేరవేర్చుతుందని తెలిపారు. ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన అనంతరం విజయశాంతి మీడియాతో మాట్లాడుతూ.. తాను గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేశానని తెలిపారు. కానీ, తనకు ఇది కావాలని పార్టీని అడగలేదన్నారు. పార్టీ అవకాశం ఇచ్చే వరకు పనిచేయాలని తా ను అనుకున్నానని, అవకాశం కోసం ఎదురుచూసినట్లు చెప్పారు.

# గ్రూప్-1 ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉంచారు. ఈ మార్కులను మార్చి 16 సాయంత్రం 5గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అభ్యర్థులు మెయిన్స్‌లో సాధించిన మార్కుల షీట్‌లను డౌన్‌లోడ్ చేసుకొని రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్త య్యే వరకు వాటిని దాచి ఉంచాలని టీజీపీఎస్సీ ఈమేరకు సూచించింది. ఇదిలా ఉంటే ప్రొవిజనల్ మార్కుల వివరాలను విడుదల చేసిన టీజీపీఎస్సీ అభ్యర్థులకు తమ మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో మార్చి 10 నుంచి 24వ తేదీ సాయంత్రం 5గంటల వరకు మా త్రమే చేసుకోవాలని సూచించింది. అయితే ఒక్కో పేపర్‌కు రూ.1,000 చొప్పున ఫీజు ఖరారు చేసింది. ఈ ఫీజును చెల్లించి మా ర్కుల రీకౌంటింగ్‌కు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్ చేసుకునే అభ్యర్థులు కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖా స్తు చేసుకోవాల్సి ఉంటుందని టీజీపీఎస్సీ తెలిపింది. రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులందరి మొత్తం మార్కులను పరిగణలోకి తీసుకొని వాటిని కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచుతుంది. ఇలా తుది జనరల్ ర్యాంకింగ్స్ జాబితా (జీఆర్ఎల్)ను విడుదల చేసి దాని ఆధారంగా అభ్యర్థులను సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలవనున్నారు. అయితే నోటిఫికేషన్‌లో సూచించినట్లుగా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇతర డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించింది. మార్కుల షీట్‌లు డౌన్‌లోడ్/ రీకౌంటింగ్ దరఖాస్తుకు సంబంధించి ఏవైనా సాంకేతికపరమైన సమస్యలు ఎదురైతే అభ్యర్థులు 040-23542185/040-23542187 లేదా టీజీపీఎస్సీ హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని సూచించింది. ఈనెల 11న గ్రూప్-2 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేయనుంది. ఈనెల 20తేదీలోపు అన్ని పోటీ పరీక్షల ఫలితాలను ప్రకటించనుంది.

**ఎట్టకేలకు ఫలితాలు..**ఎట్టకేలకు గ్రూప్-1 ఫలితాలను టీజీపీఎస్సీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్ప డిన తర్వాత మొట్టమొదటి గ్రూప్-1 నోటిఫికేషన్ ఇది. ఈ నియామక ప్రక్రియ తుదిదశకు చేరుకుంటోంది. గత బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో 2022 ఏప్రిల్‌లో 503 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. అదే ఏడాది అక్టోబర్‌లో ప్రిలిమ్స్ నిర్వహించి 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసింది. అయితే ఇంతలోనే గ్రూప్-1 ప్రశ్నపత్రం లీక్ అయినట్లు నిర్ధారణ అవడంతో ఆ పరీక్ష రద్దు అయింది. ఆతర్వాత మళ్లీ 2023 జూన్ 11న రెండోసారి ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా, పరీక్ష నిర్వహణ ప్రక్రియలో లోపాలు జరిగాయని.. అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోలేదని తదితర కారణాలతో కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న న్యాయస్థానం పరీక్షను రద్దు చేయాలని ఆదేశించడంతో ఆ పరీక్ష కూడా రద్దయ్యింది. ఆతర్వాత కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అదనంగా 60 గ్రూప్-1 పోస్టులు కలిపి మళ్లీ మొత్తం 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ వేశారు. వీటికి ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షను నిర్వహించిన ప్రభుత్వం తాజాగా ఫలితాలను విడుదల చేసింది. ఇది లా ఉంటే అభ్యర్థుల వారీగా ఫలితాలను విడుదల చేయడంతో టాప్ స్కోర్ ఎవరికి ఎంత వచ్చిందనే జాబితాను విడుదల చేయలేదు. అయితే చాలామంది అభ్యర్థులకు 900 మార్కులకు గానూ 450 మార్కులు వచ్చినట్లుగా అంచనా వేస్తున్నారు. 440, 450 ఇలా వస్తే మంచి స్కోరు వచ్చినట్లుగా భావిస్తున్నారు. 500 క్రాస్ అయి నవారు చాలా తక్కువ మంది ఉండే అవకా శం ఉన్నట్లు సమాచారం. టాప్ స్కోర్ 500 పైగా ఉన్నట్లు అంచనా.

# లక్ష్యం దిశగా ముందుకు సాగాలి

**స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు.. కపిలవాయి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో 'లక్ష్యం' యూట్యూబ్ ఛానెల్ ప్రారంభం**

**హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 10:** లక్ష్యం దిశగా ముందుకు సాగాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నారూబాద్ కవాడిగూడలో గల అన్నం కాంప్లెక్స్‌లో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'లక్ష్యం యూట్యూబ్ ఛానెల్' కార్యాలయాన్ని వారు ప్రారంభించారు.

# చర్చకు సిద్ధమా?



(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి సహకరించడం లేదని సీ ఎం విమర్శించారు. హైదరాబాద్‌కు జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోందని.. కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రాజెక్టులు ముందుకు వెళ్ళకుండా అడ్డుకుంటున్నది రాష్ట్ర బీజేపీ నేతలే అని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేసి గండపిండేరం తొడుగుతానన్నారు. సబర్మతి, య మునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని సీఎం ప్రశ్నించారు.

**కేసీఆర్ చెల్లని రూపాయి..**

కేసీఆర్ చెల్లని రూపాయి అని, ఆయన గురించి మాట్లాడటం వృథా అని ముఖ్యమంత్రి అన్నారు. 'కేసీఆర్ స్థాయికి కాం గ్రెస్‌లో ఎవరూ సరిపోరని.. వాళ్ల పిచ్చి మా టలు, పనికిమాలిన దూషణలు, కారుకూతలు వినడానికి కేసీఆర్ రావద్దనేది కొడు కుగా తన అభిప్రాయ'మని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం కౌంటర్ ఇచ్చారు. 'కేసీఆర్‌ను బండకేసి కొట్టి ఓడించింది నేను.. పార్ల మెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా చేసింది నేనే.. తండ్రి కొడుకులకు బలుపు తప్ప ఏమీ లేదు. అడ్డగోలుగా మాట్లాడటంలో కేసీఆర్‌కు మించిన వాళ్లు లేరు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని మందుకొట్టడం స్వేచ రా? డ్రగ్స్ పార్టీల్లో దొరికిన వారిని సమర్థించడం కేటీఆర్ స్వేచరా? కేటిఆర్ అన్నట్లు ని జంగానే అసెంబ్లీకి వచ్చే స్థాయి కేసీఆర్‌కు లేదు. కేటీఆర్ ఓ పిచ్చోడు.. ఏదేదో మాట్లాడతాడు. అతడు ఒక క్రిమినల్, అందుకే కేసు లకు భయపడరు. భయపడే వ్యక్తే అయితే నేరాలు చేయడు. అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిపించాం. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటాం. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'జీతభత్యాలు తీసుకొని కేసీఆర్ పనిచేయడం లేదు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్ప కేసీఆర్ చేసిం దేమి లేదు, అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారు. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతాం' అని సీఎం చెప్పారు.

**ఆ ముగ్గురు తీన్మార్ డ్యాన్సులు..**

రైతులు బాధ పడుతున్నారు అని తెలియగానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు తీన్మా ర్ డాన్స్‌లు వేసి పైచాచిక ఆనందం పొందుతున్నారని సీఎం దుయ్యబట్టారు. తెలం గాణలో శవాలు లేస్తున్నాయంటే బీఆర్ఎస్ నేతలు పైశా చిక ఆనందం పొందుతున్నారని, పంటలు ఎండితే ప్రతి పక్షాలు సంతోషపడుతున్నాయని ఆరోపించారు. 'ప్రజలు ఇబ్బందులు పడుతుంటే బాధపడాలి. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా? రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరు? కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తిచేసివుంటే ఈ తలనొప్పులు ఉండకపోయేవి. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పె ట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీని పడావ్‌పెట్టి కాళేశ్వరం కట్టింది. రాష్ట్రంలో కరువు ఉందని అంటున్నారు. పండిన పంట నివేదిక చూసి మాట్లాడాలి తప్ప పి చ్చి మాటలు మాట్లాడటమేంటీ?' అని సీఎం మండి పడ్డారు. గతంలో రెండో పంట 35 లక్షల ఎకరాలు వేశారని, కానీ ఇప్పుడు మొదటిసారి రాష్ట్రంలో 55 లక్షల ఎకరాలలో రైతులు పంటలు వేశారని చెప్పారు. కు లగణనతో సామాజిక న్యాయం జరిగిందని, ప్రభుత్వం చేపట్టిన కులగణన ప్రభా వం వ ల్లే అన్ని పార్టీలు బీసీ లకు టికెట్లు ఇచ్చాయని సీఎం తెలిపారు. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేత హరీష్‌రావు బీజేపీకి ఓట్లు వేయించారని, అందుకే సిట్టింగ్ సీటును కోల్పోయామన్నారు. హరీశ్‌రావు పూర్తిగా బీజేపీకి లొంగి పోయారని తెలిపారు. డీలిమిటేషన్ కోసం భట్టి విక్ర మార్క అధ్యక్షతన కమిటీ వేసినట్లు పేర్కొన్నా రు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీ సుకుంటారని.. అభ్యర్థుల ఎం పిక విషయంలో పూర్తి స్వేచ్ఛ అధ్యక్షుడికి ఉంటుందన్నారు.

**మందకృష్ణ మాదిగ బీజేపీ నాయకుడిలా మాట్లాడుతున్నాడు..**


ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అంటే తనకు గౌరవం ఉందని, కానీ ఆయన బీజేపీ నాయకుడిగా మాట్లాడితే ఎలా? అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అంశం వర్తించదని, ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అన్నారు. ఇప్పుడు విడుదల చేసే పోటీ పరీక్షల ఫలితాలకు.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తమ ప్రభుత్వం వర్గీకరణ చేస్తే మాదిగలకు ఎలా అన్యాయం జరిగిందో చెప్పాలన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏమి మాట్లాడుతున్నారో తనకు తెలియదన్నారు. కేటీఆర్, కిషన్ రెడ్డిలు కలిసి తిరుగుతున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

# సినిమాల్లోకి జగ్గారెడ్డి గ్రాండ్ ఎంట్రీ.. ఏకంగా పోస్టర్ విడుదల

**హైదరాబాద్, మార్చి 10:** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తాజాగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై స్పందించారు. ప్రస్తుతం తాను పొలిటికల్ మైండ్ బ్లాంక్‌లో ఉన్నానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల ప్రకటనతో తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని కామెంట్ చేశారు. అసలు తాను ఎందుకు షాక్‌లో ఉన్నానో సమయం వచ్చినప్పుడు చెబుతానని అన్నారు. కుసుమ కుమార్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలనే తాను రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని తెలిపారు. ఇదే విషయాన్ని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా చెప్పానని అన్నారు. వారు కూడా హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తామనే తనకు చెప్పారని కానీ, ఢిల్లీలో సమావేశం జరగలేదని పేర్కొన్నారు. తన నిర్ణయాన్ని అధిష్టానం గౌరవించ లేదనే భావన తనలో లేదని అన్నారు. ప్రస్తుతం ఎవరిపై కామెంట్ చేయదలచుకోలేదని స్పష్టం చేశారు. గెలుపోటములు సమానంగా స్వీకరిస్తాను కాబట్టే తాను సంతోషంగా ఉన్నానని అన్నారు. నాకు సింపథీ నచ్చదు.. పోరాడతానని జగ్గారెడ్డి కామెంట్ చేశారు.

**సినిమాల్లోకి జగ్గారెడ్డి రంగప్రవేశం..**

మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి త్వరలో సినిమా రంగప్రవేశం




చేయబోతున్నారు. పాలిటిక్స్ నుంచి విశ్రాంతి తీసుకుని 'ఏ వార్ ఆఫ్ లవ' అనే ప్రేమ కథా చిత్రంలో లీడ్ రోల్ పోషించబోతున్నారు అయితే, ఆ మూవీకి సంబంధించి పోస్టర్ కూడా విడుదలైంది. తెలుగు, హిందీ భాషల్లో చిత్రం రూపుదిద్దుంకుంటోంది. ఈ ఉగాదికి కథ వింటానని, వచ్చే ఉగాదికి సినిమా విడుదల చేస్తామని జగ్గారెడ్డి వెల్లడించారు. జగ్గారెడ్డి నిజ జీవితం ఆధారంగా ఆయనే నటుడిగా సినిమా వస్తుందనే అంశం ప్రస్తుతం రాజకీయవర్గాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కాగా, టీపీసీసీ, సీఎం రేవంత్ రెడ్డి అనుమతితోనే సినిమాలో నటిస్తున్నానని, సినిమాలో ఇంటర్వెల్ ముందు మొదలయ్యే పాత్ర, ముగింపు వరకు ఉంటుందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ వచ్చింది.. కరువు తెచ్చింది!



**జనగామ, మార్చి 10:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరువు వచ్చిందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు ప్రకృతిపై నిందలు వేస్తున్నారని విమ ర్శించారు. సోమవారం జనగామలోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే పాలకులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. దేవాదుల కాంట్రాక్టర్లకు రూ.7 వేల కోట్ల బిల్లులు చెల్లించకపోవడం వల్ల 33 రోజులు మోటార్లు ఆన్ చేయలేదన్నారు. దీంతో రిజర్వాయర్లు నిండలేదని, పొలాలకు నీరు అందలేదన్నారు. గోదావరిలో ప్రవాహం ప్రారం కాగానే మోటార్ ఆన్ చేసి ఉంటే కరువు పరిస్థితులు వచ్చేవి కావన్నారు. సకాలంలో ఓ అండ్ ఎం పనులు చేయకపోవడం వల్లే చెరువులు, కుంటలు నిండలేదన్నారు. కృష్ణా నదిలో నీటిని ఏపీ సీఎం చంద్రబాబు ఎత్తుకెళ్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా మోటార్లు ఆన్ చేయించి చెరువులు కుంటలను నింపి, కాల్వల ద్వారా నీటిని విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి పాల్గొన్నారు.

# ప్రాధాన్యక్రమంలో ప్రాజెక్టులు పూర్తి: డిప్యూటీ సీఎం, మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, మార్చి 10:** ప్రాధాన్య క్రమంలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, వాటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. డిండి ఎత్తిపోతల పథకం పరిధిలో చివరిదశకు చేరుకున్న ప్రాజెక్టులను పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలని మంత్రులు ఆదేశించారు. సోమవారం సచివాలయంలో జరిగిన సాగునీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ ముందస్తు బడ్జెట్ సమావేశంలో ఇరువురు మంత్రులు అధికారులతో కీలక అంశాలపై చర్చించారు. గత పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వం కేవలం ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి సారించి, రాష్ట్రంలోని పాత ప్రాజెక్టుల నిర్వహణ అంశాన్ని గాలికొదలడంతో అవి ప్రమాదంలో పడే పరిస్థితి ఎదు రైందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వివిధ ప్రాజెక్టుల కింద ఉన్న భూసేకరణ, పాత ప్రాజెక్టుల నిర్వహ ణ, నిధుల సేకరణపై దృష్టి సారించాలన్నారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్‌ను ప్రా ధాన్యత అంశంగా తీసుకోవాలని, ఏఎంఆర్‌పీలో ఐదో పంపు ఏర్పాటు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టును పూర్తిగా అధ్యయనం చేసి, గోదావరి నీటితో పాలేరు రిజర్వాయర్‌ను పరిపుష్ఠం చేసే పనులను వేగవంతం చేయాలన్నారు.

# వేలకోట్ల టీడీఆర్ కుంభకోణానికి కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయోనని ఆ నలుగురు బ్రోకర్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని చెప్పారు. టీడీఆర్ పేరుతో వేల కోట్ల కుంభకోణానికి ఆ నలుగురితో కలిసి రేవంత్‌రెడ్డి తిరుగుతున్నాడని ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో టీడీఆర్ మొత్తం షేర్లను కొంత మంది రేవంత్ అనుచరులు విచ్చలవిడిగా కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే లక్ష చదరపు అడుగులు కొనుగోలు చేశారని చెప్పారు. భవిష్యత్తులో ఎఫ్ఎస్ఐ నియంత్రిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఆప్రకటన తర్వాత ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడతారని తెలిపారు. అప్పుడు టీడీఆర్‌లను అడ్డగోలు ధరలకు అమ్మేందుకు కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. టీడీఆర్‌పై శ్వేతపత్రం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**రెవెన్యూను పెంచే ప్రయత్నం లేదు..** టీడీఆర్‌కు గత నెల రోజుల్లో విపరీతమైన గిరాకీ పెరిగిందని కేటీఆర్ తెలిపారు. టీడీఆర్ పేరిట భారీ లూటీ జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా టీడీఆర్ అనుమతులు ఇచ్చామన్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదన్నారు. ఆ అనుమతులు ఇచ్చింది.. ఎఫ్ఎస్ఐ తీసుకొచ్చింది నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. ఎఫ్ఎస్ఐ నియంత్రణ వైఎస్ఆర్ హయాంలో ఎత్తివేస్తే.. తాము కొనసాగించామని గుర్తు చేశారు. రాష్ట్ర రెవెన్యూను పెంచేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నించడం లేదని విమర్శించారు. ప్రధానిని మం చోడు అనకపోతే జైలులో వేస్తారని రేవంత్‌రెడ్డి భయ పడుతున్నాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. వరంగల్‌లో ఎయిర్ పోర్టుకు కృషి చేసింది ఎవరో అందరికీ తెలుసని అన్నారు.

**కేసీఆర్ వస్తారు..:** అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని, రేపు గవర్నర్ ప్రసంగానికి వస్తారని కేటీఆర్ చెప్పారు. ఆతర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారని స్పష్టం చేశారు. కేసీఆర్ స్థాయి వేరు, వీళ్లు మాట్లాడే పిచ్చి మాటలు, పనికిమాలిన మాటలు, కారుకూతలు వినకూడదనేది ఆయన ఆలోచన అన్నారు. ఈనెల 16న బడ్జెట్ ప్రవేశపెట్టి, 17న తనకు ఈ కార్ రేసులో నోటీసులిస్తారని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభమని, మళ్లీ ఒలింపిక్స్ పెడుతానంటున్నాడని..దానికి లక్ష కోట్లు కావాలని ఎద్దేవా చేశారు.

# మందకృష్ణ మాదిగ రిలే దీక్ష

**ప్రతి ఉద్యోగ నోటిఫకేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టం తేవాలని డిమాండ్**



**ముషీరాబాద్, మార్చి 10:** మార్చి 12 నుంచి జరగబోయే శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చే శారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మంద కృ మాట్లాడుతూ.. గత నోటిఫికేషన్‌లకు వర్గీకరణ వర్తింపజేస్తామని ఆగస్టు 1న అసెంబ్లీ లో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కల్మషం లేనిది అమ్మ ప్రేమ


**మందకృష్ణ మాదిగ**

**ప్రజా ఉద్యమ కారునికి జన్మనిచ్చిన లలితమ్మ : జాజుల శ్రీనివాస్ గౌడ్**

**వెలకట్టలేనిది అమ్మ ప్రేమ : కొలాన్ హనుమంత రెడ్డి**

**గొప్ప ఉద్యమకారునికి ఊపిరి లూధినది లలితమ్మ : మాజీ మేయర్ బొంతు రామ్మోహన్**

**పాల్గొన్న జర్నలిస్టు నేతలు మారుతి సాగర్ విద్యా వెంకట్ ఇస్మాయిల్**



కుత్బుల్లాపూర్ మార్చ్ 10(వాయిస్ టుడే): ప్రజావాగ్గేయకారుడు ఉద్యమ నేత దరువు అంజన్న మాతృమూర్తి కీర్తిశేషులు లలితమ్మ దశదిన కార్యక్రమం గాజులరామారం డివిజన్ ద్వారక నగర్ లో జరిగింది, ఈ సందర్భంగా పలువురు నేతలు కీర్తిశేషులు కమ్మరి లలితమ్మకు పాటల నివాళి సభలో పాల్గొని లలితమ్మ చేసిన సేవలను కొనియాడారు అమ్మ గొప్పదనాన్ని వర్ణించారు,

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కల్మషం లేనిది అమ్మ ప్రేమని నిజాయితీకి మారుపేరు తల్లేనని, తన నిజ జీవితంలో తన తల్లితో జరిగిన కొన్ని సన్నివేశాలని సభకు తెలియజేశారు, దరువు అంజన్న వాస్తవానికి బీసీ సమాజానికి సంబంధించిన కమ్మరి కులంలో పుట్టిన బిడ్డని దరువు అనే ఉద్యమ సంస్థనే తన ఇంటిపేరుగా మార్చుకొని కుల నిర్మూలనకు నాంది పలికారని దరువు అంజన్న గొప్పతనాన్ని కొనియాడారు,

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గొప్ప వాగ్గేయకారుడు,ప్రజా ఉద్యమకారుడు అంజన్నను మన సమాజానికి అందించిన ఖ్యాతి కీర్తిశేషులు లలితమ్మకి దక్కుతుందని ఆయన కొనియాడారు, అమ్మ ఆరుగురు బిడ్డలకు ఒక కొడుకుకు జన్మనిచ్చి ఎంతో కష్టపడి యోగ్యులను చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ దరువు అంజన్న నా సహ ఉద్యమకారుడని తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్నో త్యాగాలను చేశాడని, ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఓయూ జాక్ చైర్మన్గా తెలంగాణ తీసుక రావడంలో క్రియాశీలక పాత్ర అంజన్నది అని ఇంత గొప్ప ఉద్యమకారునికి జన్మనిచ్చిన లలితమ్మ కు ఆయన అశ్రునివాళి అర్పించారు.

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలాన్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ వెలకట్టలేనిది అమ్మ ప్రేమని అమ్మ ఎంత కష్టపడైనా బిడ్డల యోగక్షేమాలను చూస్తుందని వారు బాధపడితే తట్టుకోలేదని అమ్మ గొప్పతనాన్ని తెలియజేశారు, కీర్తిశేషులు కమ్మరి లలితమ్మకు పాటల నివాళి సాంస్కృతిక స్మృతి సమ్మేళనం పేరున సంతాప సభ జరిగింది ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన పేరొందిన గొప్ప గొప్ప కళాకారులు తమ పాటలచే అమ్మ గొప్పతనాన్ని వివరించి చెబుతూ అందరిని శోకతప్త సముద్రంలో ముంచారు, ఈ స్మృతి సమ్మేళనంలో కళాకారులు గంగపుత్ర నర్సింగ్, కోదారి శ్రీనివాస్,జడల రమేష్, గజ్వేల్ వేణు,నల్గొండ నరసన్న, అల రవి, మానుకోట ప్రసాద్, మోహన్ బైరాగి, నేర్నాల కిషోర్, చక్రాల రఘు, ఆజాద్, షేక్ బాబా, అనువోజు వెంకటేశం, నకరికంటి కిరణ్, పాలమూరు గోపాల్, శైలజ,అంజలి, పేరాల యాదగిరి, జనగామ ప్రతాప్, మాపల్లె శంకర్, వెంకటాచారి,యాకన్న, రమేష్, రాజు, హనుమంతు, బాలు, ప్రవీణ్, డోలక్ చిన్న శివ, ఫ్యాడ్ సంపత్, కీబోర్డ్ నారాయణ, బుల్లెట్ వెంకన్న, కొండ్ర కుమార్, గజ్జల శ్రీనివాస్,సాయిద్, అనిల్ తదితర పాల్గొన్నారు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్, శ్రావణ్, టి యు డబ్ల్యూ జే రాష్ట్ర నాయకులు మారుతి సాగర్, సూర్య దినపత్రిక బ్యూరో ఇంచార్జ్ విద్యా వెంకట్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుమర్తి రాజు,బొట్టు సంజీవరెడ్డి, నర్సింగారావు, రూబెన్, తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ విఠల్, టెమ్జు రాష్ట్ర అధ్యక్షులు ఇస్మాయిల్ భాయ్, సాయి అలేఖ్య సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ అరుణ, వేల్పూరి కామేశ్వరరావు,సత్యం రెడ్డి మల్లారెడ్డి కాలనీ శ్రీరామ్ నగర్ కాలనీ యండమూరి ఎంక్లేవ్ జాస్మిన్ గార్డెన్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ అన్న,వేణు,సామాజిక బీసీ ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్, నరహరి, జంగిరి ఇందిరా సుధాకర్, తిరుపతన్న, అన్న టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా నాయకులు సుగ్రీవు, భూమి శ్రీనివాస్, వి6 లక్ష్మణ్, దిశా భూమన్న, సూర్య నాగరాజ్, ప్రభాకర్, దామోదర్ రెడ్డి, టీయూ డబ్ల్యూజేఎఫ్ నాయకులు బాల్రాజ్, సాయిరాజ్, కుమార్, కూరాకుల నరసింహ, నర్సింగ్ యాదవ్, గుట్ట నర్సింగ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి పాటుపడాలి కుందారం గణేష్ చారి

సికింద్రాబాద్ మార్చ్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో స్వర్ణోత్సవాల వేడుకలు త్రిమూర్తుల గౌరీ శంకర్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరికొండ మధుసూదనాచారి, సుదర్శన చారి, జగన్నాథం, వెంకటాచారి, వేములవాడ మదన్మోహన్, పులిగిల్ల శ్రీనివాస్ రామలక్ష్మి, తో కలిసి కుందారం గణేష్ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణుల కోసం 40 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న కుందారం గణేష్ చారిని ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉంటూ అభివృద్ధి దిశగా ముందుకు నడవాలని ఆకాంక్షించారు. మనలో ఐక్యత ఉంటేనే సమస్యలు హక్కులను పరిష్కరించుకో గలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమాచారి, శివానందం, విఠలాచార్యులు పాల్గొన్నారు.



## మహిళా పోరాట చేవను పంచిన సావిత్రిబాయి

**ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి సభ.....**

సికింద్రాబాద్ మార్చ్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టిపిఎస్కే) సుందరయ్య విజ్ఞాన కేంద్రం అవరణ లో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా టిపిఎస్కే రాష్ట్ర అధ్యక్షుడు జి.రాములు, రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సావిత్రిబాయి సామాజిక స్పూర్తి ని గత 11 ఏళ్లుగా కొనసాగిస్తున్నాం అని, ఆమె వర్ధంతి జయంతి సభలను అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ.. మహిళలు భూగర్భ గనుల్లో పనిచేయడం నుంచి అంతరిక్షం వరకు ఎదగడానికి గౌరవించబడానికి కారణం చదువుతల్లి సావిత్రిబాయి పూలనే కారణమని అన్నారు, ఈ విషయాన్ని ఎవ్వరూ విస్మరించకూడదని తెలిపారు. తొలి మహిళా.. చైతన్య 'మొలక' ఇక మొలకెత్తడం ఆగదు అని, ఆధిపత్యం చెల్లదని మహిళా హక్కుల పోరాటాన్ని అపడం ఇక అసాధ్యమని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి నేటికీ 29 సంవత్సరాలు అయినా అమలు కాకుండా అడ్డుకుంటున్నది ఎవ్వరూ అని ప్రశ్నించారు. ప్రతి మహిళ కు 2500 ఇస్తామన్న హామీ ఎందుకు అమలు చేయట్లేదనీ, అమెరికా లో 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారత్ లో 17 శాతం మాత్రమే ఉద్యోగాలు చేస్తున్నారని, ఈ అసమానతలకు కారణం ఏమిటో కేంద్రం, రాష్ట్ర పాలకులు తేల్చాలని హెచ్చరించారు. చదువుకు మూల స్తంభాలు మహిళా ఆత్మ గౌరవ పతాక నిత్యం రగిలే జ్వాల సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి ఎస్ కే హైదరాబాద్ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు జి.నరేష్, కవి రాజయ్య ఎన్ శంకర్ న్యాయోక్రసర్ టీచర్ శారద సాత్విక, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలి: మంద కృష్ణ మాదిగ



సికింద్రాబాద్ మార్చ్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: జరగబోయే శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం రోజు ఇందిరా పార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా కమిటీ అధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని ఆగస్టు 1 న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్ -1,2,3, హెచ్ డబ్ల్యు ఓ, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. మాదిగలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు కొనసాగుతున్నాయని, తరువాత శాంతి యుతంగా ధర్నాలు, రాస్తారోకోలు, ఎం ఆర్ ఓ, కలెక్టర్ కార్యాలయల ముట్టడిలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



## మిలియన్ మార్చ్ స్ఫూర్తితో ఉత్తరాదివారిని తరిమేద్దాం

**అన్ని వర్గాలు భాగస్వామ్యం కావాలి....**

**దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్...**

సికింద్రాబాద్ మార్చ్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: దక్షిణాది ఉద్యోగాలు వ్యాపారాలు ఉపాధి అవకాశలను కొల్లగొడుతున్న ఉత్తరాది దోపిడీదారులను హైదరాబాద్ నుండి తరిమెయ్యాలని దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జేఏసీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కో చైర్మన్లు నకిరేకంటి సంజీవరావు బైగళ్ల నాగేశ్వరావు నమిడిదొడ్డి ఆనంద్ తాడేం బాలస్వామి బింగి రాములు అంకర్ల సుమన్ తో కలిసి మాట్లాడుతూ తెలంగాణ జేఏసీ రాష్ట్ర సాధన కోసం సబ్బండ కులాల సహకారంతో ఎలా ఉద్యమం జరిగిందో అలాగే దక్షిణాది జేఏసీ కూడా హక్కుల సాధన ఆత్మ గౌరవం కోసం ఉద్యమిస్థామని అన్ని వర్గాలు ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.



## కొంపల్లి ఈద్గా పునరుద్ధరణను సత్వరంగా పరిష్కరిస్తానన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో ముస్లిం సోదరుల విన్నపం మేరకు లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రంజాన్ పండుగ లోపు కొంపల్లి ఈద్గాను పునరుద్ధరించాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆదేశించారు..అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాను పరిశీలించడం జరిగింది.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ నెల సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ లోపు ఈద్గా పనులు పూర్తయి... మీరు అందరూ ఇక్కడే రంజాన్ పండుగ రోజు ప్రార్ధనలు చేసేలా కృషి చేస్తానన్నారు..మున్సిపల్ అధికారులు త్వరలోనే పని పూర్తి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, షైక్ ఇబ్రహీం, చాంద్ పాషా,ఖదీర్,మహమూద్,మధర్ మియా,పాషా,జబ్బార్,యాసిన్,అక్బర్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ నగర్ బి -బ్లాక్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ మార్చ్ 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని మైసమ్మ నగర్ బి -బ్లాక్ కమిటీ సభ్యులుగా అధ్యక్షులు . బస్వప్ప , జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, కోశాధి కారి శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్, సంతోష్, రాములు, సాయి ,ప్రేమ్ నూతనంగా ఎన్నికైన సందర్బంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్బంగా హన్మంతన్న మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, బుచ్చి రెడ్డి పాల్గొన్నారు.



## ప్రతాప్ రెడ్డి లేఅవుట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి కాలనీ సమస్యలపై వినతి పత్రం

కుత్బుల్లాపూర్ మార్చి 10 (వాయిస్ టుడే): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ,పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ 5 వార్డు పరిధిలోని ప్రతాపరెడ్డి లేఔట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి ని కలిసి తమ కాలనీలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సంతకం చేసిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కాలనీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ తమ కాలనీ లో మంచినీరు మురుగునీటి (అండర్ డ్రైనేజ్) మరియు వీధిలైట్లు, సిసి రోడ్ల సమస్య తీవ్రంగా ఉన్నదని, చాలా రోజులుగా తమ కాలనీ వాసులు మౌలిక వసతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని త్వరగా తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి (సంతకం) ఆమోదించిన వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేశామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కూడా తమ కాలనీ సమస్యలు పరిష్కరించడానికి సానుకూలంగా స్పందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ యాస శోభ రెడ్డి జనరల్ సెక్రటరీ ప్రహ్లాద్ ట్రెజరర్ రమేష్ ఈసీ మెంబర్ తరుణ్, యానాలలింగారెడ్డి నరసింహ, రవీందర్ రెడ్డి , మరియు కాలనీ వాసులు, తదితరులుపాల్గొన్నారు.



## దావత్ ఏ ఇస్తారులో పాల్గొన్న హబీబా.సుల్తానా

జూబ్లీహిల్స్ 10 మార్చ్( వాయిస్ టుడే ): బోరబండలోని సైట్ -4%డ%5 అజాజ్ బేగ్ నిర్వహించిన ఇఫ్తార్ దావత్ లో పాల్గున్న మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియోద్దీన్ సతీమణి హబీబ సుల్తానా.

## గ్రీన్ ఇండియన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డ్స్

సికింద్రాబాద్ మార్చ్ 10 వాయిస్ టుడే ప్రతినిధిః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీలోని పిజిఆర్ సిడిఈ ఆడిటోరియం లో గ్రీన్ ఇండియన్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డి జ్యోతి రెడ్డి నేతృత్వంలో ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డు 2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ సమాజానికి సేవ చేస్తున్న పలువురు మహిళలను ఇన్స్పిరేషన్ అవార్డుతో జ్యోతి రెడ్డి సత్కరించి మాట్లాడారు. మహిళల్లో గతం కంటే నేడు చాలా మార్పు వచ్చిందని చైతన్యం రావడంతో ముందుకు వస్తున్నారని తెలిపారు. సైకిల్ నుండి మొదలుకొని విమానాలు నడిపేస్తాయి కి మహిళలు ఎదిగారని కొనియాడారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 11 మార్చి 2025



## తెలంగాణ రాష్ట్రాన్ని తక్కువ చేసి మాట్లాడితే ఖబర్దార్ రేవంత్ రెడ్డి

### ఓయూ జేఏసీ అధ్యక్షులు డా. ఎల్చాల దత్తాత్రేయ....

సికింద్రాబాద్ మార్చ్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: రాష్ట్ర ఆర్థిక అంశాల మీద అవగాహన లేక అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని తక్కువ చేస్తూ రాష్ట్ర పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి ఖబర్దార్ అని హెచ్చరిస్తూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక నిపుణులతో క్లాసులు చెప్పించు కోవాలనీ ఓయూ జేఏసీ అధ్యక్షుడు డా.ఎల్చాల దత్తాత్రేయ సూచించారు. సోమవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఓయూ జేఏసీ అధ్యక్షుడు డా.ఎల్చాల దత్తాత్రేయ మాట్లాడుతు రేవంత్ రెడ్డి జాతీయ మీడియా ముందు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రమని సీఎంగా తన చేతిలో 500 కోట్లు కూడా లేవు అనీ హేళనగా మాట్లాడడం సిగ్గుచేటు అని, ఇచ్చిన 6 గ్యారెంటీలు 13 హామీలు అమలు పరచడం చేతకాక అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని అబాసు పాలు చేస్తూ మాట్లాడడం దిగజారుడుతనానికి నిదర్శనం అని, 10 సంవత్సరాలలో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉన్నట్టుగా ఆర్బిఐ నివేదికలు సర్వే సంస్థలు కుండబద్దలు కొట్టినట్టు గా చెబుతుంటే మీ చేతగాని నాయకత్వం వల్ల 15 నెలల్లో తెలంగాణ కుక్కలు చింపిన విస్తరిలా మారిందన్నారు. ప్రతినెల రాష్ట్రానికి 18 వేల కోట్ల ఆదాయం వస్తే అందులో 6 వేల కోట్లు అప్పులకు గ్యారెంటీ లకు ప్రభుత్వ ఉద్యోగుల జీత భత్యాలకు పోగా మిగిలిన 12 వేల కోట్లు ఏం చేస్తున్నావో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రాష్ట్ర సొమ్మును అప్పనంగా ఢిల్లీకి కప్పంగా కడుతున్నది వాస్తవం కదా, తక్షణం తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని దత్తాత్రేయ డిమాండ్ చేశారు. రైతుబంధులో కోతలు, రుణమాఫీలో ఎగవేతలు, రైతు బీమా ఉసేలేదు,450 రైతుల ఆత్మహత్య, మహిళలపై దాడులు, హైడ్రా పేరుతో కూల్చివేతలు, ఎస్ఎల్బీసీతో కార్మికుల చావులు, కృష్ణా గోదావరి నది జలాలను ఆంధ్ర దోచుకుపోతుంటే చూస్తూ కూర్చున్న చేతగాని సీఎం వి ఒక్క రోజు కూడా తెలంగాణకు జై కొట్టని రేవంత్ రెడ్డి తెలంగాణకు సీఎం కావడం దురదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నేతలు మంథని మధు, పెద్దమ్మ రమేష్ ముదిరాజ్, శ్యామ్,రామకృష్ణ, శ్రీకాంత్, అనిల్ ప్రజాపతి,కోడూరు రఘు,దయాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## బ్రూస్లీ షాటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 15వ వార్షికోత్సవ వేడుకలు

### పాఠశాల స్థాయి నుండే కరాటే నేర్పించాలి

సికింద్రాబాద్, మార్చ్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): మార్షల్ ఆర్ట్స్ పాఠశాల, కళాశాల ల స్థాయిలో కచ్చితంగా నేర్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సినీ నటుడు సుమన్ కోరారు. తార్నాకలో బ్రూస్లీ షాటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 15వ వార్షికోత్సవ వేడుకలు ఆర్ ఆర్ బిల్డర్స్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సంస్థ వ్యవస్థాపకులు ఎన్. శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమన్, పోలీసు డీఎస్పీ లకావత్ దేవలా నాయక్, జైళ్ల శాఖ సూపరెండెంట్ శివ కుమార్ గౌడ్ తదితరులు హాజరై బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. మార్షల్ ఆర్ట్స్ ను ప్రమోషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను 11వ ఏట నుండి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నానని తన అనుభవాలను వివరించారు. కరాటేతో మానసిక స్థైర్యం, శారీరక దృఢత్వం వస్తుందన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ తో పాటు క్యారెక్టర్ నిర్మాణం చేసుకోవచ్చన్నారు. ముఖ్యంగా డ్రగ్స్కు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో కవి గాయకులు డా. అందె శ్రీ, బాలపరమేశ్వరరావు, పర్వీన్, ఆర్ ఆర్ బిల్డర్స్ వాసు, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సుశీల్, దయాకర్, నరేష్ తదితరులు ముఖ్యులుగా పాల్గొన్నారు.




## ఆంజనేయ నగర్‌లోని బాల తరంగ్ ప్రి అండ్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా 12వ వార్షికోత్సవ సంబరాలు

కూకట్ పల్లి, మార్చ్ 10(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ లోని బాలతరంగ్ ప్రి అండ్ ప్రైమరీ పాఠశాలలో 12వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు తమ సంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను స్థానికులు ఆకర్షించారు. ఈ మేరకు యూకేజీ విద్యార్థులు స్థాత కోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోనికి ముఖ్య అతిథులుగా శ్రీ డాక్టర్ శంకరమంచి శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.కె నూర్జహాన్, కాలనీ కమిటీ మెంబర్ మున్నా కృష్ణమూర్తి, సత్యనారాయణ, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథిగా హాజరై, ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి, నూతన కమిటీ సభ్యులను సన్మానించిన కాట దంపతులు, నిర్మల జగ్గారెడ్డి.**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం గ్రామస్థులకు భక్తి, శ్రద్ధా కేంద్రంగా ఉంది. ఆలయ అభివృద్ధి కోసం నూతన దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, భక్తుల సేవలో అంకితభావంతో పని చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు:

చైర్మన్: మద్ది ప్రతాపరెడ్డి డైరెక్టర్స్:యాదగిరి గౌడ్, వీరస్వామిజి, పోతురాజు ఆశ, గడ్డం జంగారెడ్డి, ఎం. శ్రీనివాస్ గౌడ్, భజరంగ్ సింగ్, పొన్నబోయిన రాజు, పూజారి కృష్ణ, ఎం. వీర మల్లేష్, జి. కోటేశ్వర్ గౌడ్, బి. భాస్కర్ గౌడ్, యు. అశోక్ గౌడ్, ప్రధాన అర్చకులు: ఎం. శివలింగాలు కాట శ్రీనివాస్ గౌడ్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారిని ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

అలాగే, భక్తుల సౌకర్యార్థం ఆలయంలో వసతి, నీటి సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిటీకి సూచించారు. భక్తుల విశ్వాసానికి అర్హమైన విధంగా ఆలయ నిర్వహణ జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో %ట+××జ% ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు తదితరులు పాల్గొన్నారు.




## మహిళ లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే: నీలం మధు ముదిరాజ్

### సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నీలం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిట్కుల్ లోని ఎంఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు. ఆ మహనీయురాలి జయంతిని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజాప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.

**తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించబడిన విజయశాంతి (రాములమ్మ )ని బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ .**



## ఆపదలో ఆదుకునే దేవుడు వీరభద్రుడు

**చూడచక్కని ఆధ్యాత్మిక క్షేత్రం.. బొంతపల్లి వీరభద్ర దేవాలయం**

**నూతన కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయండి**

**నీలం మధు ముదిరాజ్**

**బొంతపల్లి ఆలయ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న నీలం మధు**




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : తనను నమ్ముకున్న భక్తులకు ఆపదలో ఆదుకునే దేవుడు బొంతపల్లి వీరభద్ర స్వామి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి టీజీఐఐసి చైర్మన్,సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి,ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గార్లతో కలిసి హాజరయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ప్రతాప్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో చూడ చక్కని ఆధ్యాత్మిక క్షేత్రం బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం అన్నారు. ఇక్కడ భక్తులు ఏదైనా కోరికలు కోరుకుంటే స్వామి వారి అనుగ్రహంతో వెంటనే వారి కోరికలు ఫలిస్తాయని ప్రజలు నమ్ముతారని తెలిపారు. అంతటి మహత్తు గల దేవాలయ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతాప్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దేవాలయ కమిటీకి తన మద్దతు ఎల్లవేళలా ఉంటుందని అందరం కలిసికట్టుగా పనిచేస్తూ దేవాలయ అభివృద్ధిలో పాలుపంచుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధారాణి, పిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, వడ్డే కృష్ణ,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,నాయకులు చంద్రారెడ్డి , తిరుమలవాస్,గారెల మల్లేష్, తుడుమ్ శ్రీనివాస్,భిక్షపతి రెడ్డి,అలెటి శ్రీనివాస్,నర్సింలు, వీరేష్, నాగరాజు, సుంకరబోయిన మహేష్,భిక్షపతి,గుడి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇచ్చేవారిలా ఎదగండి

**వర్ధమాన ఇంజనీర్లకు ఫైటెక్ ఎంబెడెడ్ డైరెక్టర్ ఉద్బోధ**

**అధ్యాపక వికాస కార్యక్రమం ప్రారంభం**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : వర్ధమాన ఇంజనీర్లు ఉద్యోగార్థులుగా కాకుండా, ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని ఫైటెక్ ఎంబెడెడ్ సేల్స్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సింగ్ ఉద్బోధించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎమర్జింగ్ ఐఐవోటీ ధోరణులు, ఆవిష్కరణలు' అనే అంశంపై నిర్వహిస్తున్న అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్ డీపీ) సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఆవిష్కరణలను నడిపించడంలో ఇంజనీర్ల పరివర్తన పాత్రను నొక్కి చెప్పారు. ఇంజనీర్లు కేవలం సేవ కోసం ఉద్దేశించబడలేదని, వారు కొత్త అవకాశాలు, ఉద్యోగ సృష్టికర్తలుగా అభివర్ణించారు. భారతదేశంలో సాఫ్ట్‌వేర్ లో ముందున్నప్పటికీ, స్వదేశీ హార్డ్ వేర్ లేదని, అలాగే ఎన్నో బహుళ జాతి కంపెనీలకు భారతీయులు నేతృత్వం వహిస్తున్నప్పటికీ, మనదైన విశ్వశ్రేణి ఉత్పత్తులు పెద్దగాలేవని విచారం వెలిబుచ్చారు. ఫైటెక్ ఎంబెడెడ్ లో లెక్కలేనన్ని వినూత్న ఉత్పత్తుల రూపకల్పన చేయగల మైక్రోప్రాసెసర్ యూనిట్లను ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. కొత్త వాటిని సృష్టించాలని, ఆవిష్కరణలు చేయాలని అభిలషించే వారంతా, తమ దృక్పథాన్ని తక్షణం మార్చుకుని, ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని అరుణ్ కుమార్ ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి మాట్లాడుతూ, ఫైటెక్ ఎంబెడెడ్, గీతం మధ్య సహకారం ప్రాముఖ్యతను వివరించారు. ఈ భాగస్వామ్యం గీతం విద్యార్థులకు సాంకేతికత బదిలీ, ఇంటర్న్ షిప్ లు, ప్రాంగణ నియామకాలకు మార్గం సుగమం చేస్తుందని అభిలషించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని అంతా సద్వినియోగం చేసుకుని, ఆచరణాత్మక అనుభవాన్ని గడించాలని పిలుపునిచ్చారు. దీనికోసం ఫైటెక్ తో మంగళవారం అవగాహనా ఒప్పందంపై సంతకం చేయబోతున్నట్టు డాక్టర్ శాస్త్రి ప్రకటించారు. తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి అతిథులను స్వాగతించి, తమ విభాగం ప్రగతి, సాధించిన విజయాలను వివరించారు. ఎఫ్ డీపీ నిర్వాహకుడు ప్రొఫెసర్ పి.త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. సోమవారం అంతా అధ్యాపకులకు శిక్షణ ఉంటుందని, మంగళ-బుధ వారాలలో విద్యార్థులకు వారి నైపుణ్యాలను పెంచుకునేలా శిక్షణ సాగుతుందని ఆయన వెల్లడించారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ జన్మదిన వేడుక

## ఆత్మీయ స్నేహ బంధానికి 40 వసంతాలు

ఖమ్మం, మార్చ్ 10 ( వాయిస్ టుడే ): అంకిత భావంతో పనిచేసిన సీనియర్ జర్నలిస్టు జర్నలిస్ట్ సూర్యనారాయణ జన్మదిన వేడుక ఘనంగా జరిగింది. ఇల్లెందులో 1984లో పత్రికా రంగంలో అడుగుపెట్టి వివిధ దిన పత్రికలలో పని చేసిన సీనియర్ జర్నలిస్ట్ యస్.వి. సూర్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్, ఆర్, భవానీ సింగ్ సూర్యనారాయణను సన్మానించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందులోను, ఖమ్మంలోను యస్.వి. సూర్యనారాయణ 'ఇండియన్ ఎక్స్ప్రెస్', 'ఆంధ్రప్రభ' దినపత్రికలకు కరస్పాండెంట్గా, విజయవాడలో కరస్పాండెంటీగా, సబ్ ఎడిటర్గా పని 1 చేసారని గుర్తు చేసారు. వృత్తిలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ఎంతో కష్టపడి పనిచేసి, నిజాయితీగా అంకిత భావంతో విధులను నిర్వర్తించిన జర్నలిస్ట్ గా సూర్యనారాయణ గుర్తింపు పొందారని ఆయన ప్రసంశించారు. తాను 1984, 1985 సంవత్సరాలలో ఖమ్మంలో వారితో కలిసి రిపోర్టర్లుగా పనిచేసే అవకాశం కలిగిందని అన్నారు. ఖమ్మంలో జర్నలిజం 40 వసంతాలు పూర్తి చేసుకున్నదని, తమ స్నేహం కూడా 40 వసంతాలు పూర్తి చేసుకున్నదని, ఈ సంతోషకమైన విషయం మరువ లేనిదని స్పష్టం చేసారు. అప్పట్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు పది మంది మాత్రమే వుండేవారని, జర్నలిస్టులందరిలో సూర్యనారాయణ వయసులో చిన్నవాడని, ఎంతో చురుకుగా, ఉత్సాహంగా పని చేసేవాడని ఆయన కొనియాడారు. ఇండియన్ ఎక్స్ప్రెస్లో ఎన్నో వ్యాసాలను వ్రాసి ప్రజల ఆదరణను పొందారని, పాత్రికేయ రంగంలో ఇటువంటి జర్నలిస్టులు అరుదుగా వుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇల్లెందులో 'ఉదయం'కు, కర్నూలులో 'ది గార్డియన్'కు రిపోర్టర్గా పనిచేసిన సూర్యనారాయణ సీనియర్ జర్నలిస్టులందరికీ సుపరిచితుడని అన్నారు. ఆనాటి జర్నలిస్టులలో సూర్యనారాయణక' ప్రత్యేక స్థానం వుండేదని, అందరూ ఆయనను అభిమానించేవారని అన్నారు.



సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ఆ రోజులలో ఖమ్మంలో జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్, కంప్యూటర్స్, బస్ పాసులు లేవని, అప్పుడు ప్రింట్ మీడియా ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నదని, వార్తా పత్రికల ద్వారా వార్తలు అందించటంలో జర్నలిస్టులు విశేషంగా కృషి చేసారని, జిల్లా పాత్రికేయరంగ చరిత్రలో అప్పటి రోజులను సువర్ణాక్షరాలతో లిఖించవచ్చునని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ఆనాడు ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా పని చేయడం ఒక గొప్ప అవకాశంగా భావించేవారని, జర్నలిస్టులను ప్రజలు ఎంతో గౌరవించేవారని అన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, పాత్రికేయ మిత్రులకు , సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అత్యంత ఆత్మీయంగా జరిగింది.



## జిల్లా స్థాయి చెస్‌లో సెయింట్ ఆమెన్ హై స్కూల్ విద్యార్థికి ద్వితీయ స్థానం

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చ్ 10: యునైటెడ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఓపెన్ టు ఆల్ చెస్ ఛాంపియన్షిప్ 2025 పోటీలను ఇటీవల అనుమకొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నరు. ఈ పోటీలలో అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ లో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమన్ హై స్కూల్ విద్యార్థిని పి విశ్వజిత్ (8,వ తరగతి ) జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారని పాఠశాల కరెస్పాండెంట్ కోడం శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన అభినందన సభ కార్యక్రమంలో శ్రీధర్ మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కో డం సబిత మాట్లాడుతూ శారీరకంగా శారీరకమైన ఆటలతో పాటు మానసిక ఉల్లాసం నిచ్చే చదరంగం వంటి ఆటలను చిన్న వయసు నుండే పిల్లలకు అలవాటు చేయాలని అన్నారు. కథల పుస్తకాలు రామాయణ భగవద్గీత వంటి పుస్తక పఠనాలతో మెదడు చురుకుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాయనీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



## షేక్ చోటే బాబాకు డాక్టరేట్

ఖమ్మం,మార్చి 10 ( వాయిస్ టుడే ): కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ చోటే బాబాకు డాక్టరేట్ దక్కినందుకు యం.డి. అఫ్జల్, మంద వెంకటేశ్వర్లు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహిత షేక్ చోటే బాబాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ డాక్టరేట్ సెమినార్లో 2025. యూరోపియన్ యూనివర్సిటీ వారు మరియు అమెరికన్ యూనివర్సిటీ వారు కలిసి ప్రపంచంలో ఒక 20 దేశాలలో పలు రంగాలలో సేవలు గుర్తించి ఢిల్లీలో ఫైవ్ స్టార్ హొటల్లో సెమినార్ జరిగిందని తెలియజేశారు. ఈ సెమినార్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ చోటేబాబాకు యూరోపియన్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ డిగ్రీని సోషల్ సర్వీస్ మరియు పబ్లిక్ రిలేషన్షిప్ పైన ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సెమినార్ లో 2025 సంవత్సరానికి 20 దేశాల్లో వారి వారి సేవలను గుర్తించి వందమందికి డాక్టరేట్ ఇవ్వటం జరిగింది. ఈ సెమినార్ కి ముఖ్య అతిథులుగా పలు దేశాల నుండి ఎంబసీ కౌన్సిలర్. గణ హై కమిషన్. శ్రీలంక గ్లోబల్ టూరిజం కౌన్సిల్ మెంబర్. పలస్తీన్ ఎంబసీ కౌన్సిలర్. ఐలాండ్ ఇటలీ అమెరికా యూరప్ ఫ్రాన్స్ ఇంటర్నేషనల్ డెలిగేట్స్ సెంట్రల్ యూనివర్సిటీ.వారణాసి యూనివర్సిటీ. వెంకటేశ్వర ఓపెన్ యూనివర్సిటీ.మోనాడ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్లు మరియు ప్రొఫెసర్లు. సెంట్రల్ మినిస్టర్ ఫర్ సోషల్ జస్టిస్ భారత పద్మశ్రీ అవార్డు గ్రహీత జితేందర్ సింగ్ షుంటే మరియు అధికారులు మేధావులు పాల్గొన్నారని తెలిపారు. ఇంత పెద్ద సెమినార్లో ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండలం బూడిదెంపాడు గ్రామానికి చెందిన వ్యక్తి షేక్ చోటే బాబాకు ఈ డాక్టరేట్ డిగ్రీ రావడం అందరూ సంతోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యం.డి. నవాజ్, ఖాజా, మల్సూర్, అర్షద్, చాంద్ పాషా, రాధాకృష్ణ, కర్నాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఖాదర్ బాబా,శకీల్ తదితరులు పాల్గొన్నారు.

## రమజాన్ మాసం.. వరాల వసంతం

### ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ



ఖమ్మం, మార్చి, 10 ( వాయిస్ టుడే)బీ రమజాన్ మహామాసం వరాలు కురిపించే మాసమని, ఈ నెలలో ప్రతి ఒక్కరూ.. ఎంత వీలైతే అంత సమయం ఖురాన్ తో గడపాలని, ధాన ధర్మాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ అన్నారు. నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో ఖత్మే ఖురాన్ వేడుక ఘనంగా జరిగింది. తరావీహ్ నమాజ్ లో కేవలం తొమ్మిది రోజుల్లోనే ఖురాన్ పఠనం పూర్తి చేసిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఖత్మే ఖురాన్ సందర్భంగా దువా చేయడానికి ముందు జరిగిన ఆధ్యాత్మిక సభలో ముఫ్తీ రవూఫ్ ఖాన్ ప్రధాన ఉపన్యాసం చేశారు. మనిషి తన జీవితంలో చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం పొంది.. అల్లాహ్ చూపిన మార్గానికి దగ్గరయ్యేందుకు రమజాన్ కు మించిన మాసం మరొకటి లేదన్నారు. ఈ నెలలో ఒక సత్కార్యం చేస్తే.. ఏడు రెట్ల పుణ్యం లభిస్తుందని ఆయన చెప్పారు. అందుకే ఈ మాసాన్ని ప్రతి ఒక్కరూ సత్కార్యాలతో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మనిషి ఎప్పటికీ అల్లాహ్ పై విశ్వాసం కోల్పోవద్దని, ఆయనను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఏది అడిగితే అది పొందవచ్చని అన్నారు. ఖురాన్ పఠనం మాత్రమే పూర్తయిందని.. తరావీహ్ నమాజ్ ప్రతి ఒక్కరూ రమజాన్ నెలంతా కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ నమాజ్ లో ఖురాన్ వినడం ప్రతి ఒక్కరికీ.. విధిగా నిర్ణయించబడిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ రమజాన్ ప్రాధాన్యత ను గుర్తించి మెసులుకోవాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ సూచించారు. అంతకు ముందు మదర్సాలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కు నగరంలోని పలు ప్రాంతాల ముస్లింలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో అఫ్జల్ హసన్, సయ్యద్ ఇస్మాయిల్, యాకుబ్ పాష, ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




## పేదలకు రంజాన్ కిట్లు పంపిణీ

ఖమ్మం , మార్చి 10 ( వాయిస్ టుడే ): రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షలు 9వ రోజుకు చేరిన సందర్భంగా, సోమ వారం ఖమ్మం ఎంపిజే జిల్లా ప్రధాన కార్యాలయంలో, పేద ముస్లిం లకు నిత్యావసర సరుకుల కిట్ లను పంపిణీ చేశారు. ముఖ్య అతిధిగా ఎంపిజే ఫౌండర్ మెంబర్ , ఆక్స్ఫర్డ్ హైస్కూల్ కరెస్పాండెంట్ జాఫర్ మతీన్ హాజరై కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వలె, ఈ సంవత్సరం కూడా రంజాన్ మాసం లో, పేద ముస్లిం లకు నిత్యవసర సరుకులు అందించడం బాధ్యత గా భావిస్తున్నాము. ఎంపిజే ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షం వహించి, శాంతి, న్యాయం కోసం పాటుపాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీజే జిల్లా ఉపాధ్యక్షులు ఎం. ఏ. గఫార్, కోశాధికారి ఎం.డి. హకీమ్, కార్యదర్శి ఎం.డి. రజబలి, సభ్యులు గఫార్, హుసేన్ మియా, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.





## కివి పాఠశాలలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చ్ 1 : వరంగల్ అండర్ రైల్వే గేట్ లోని కరిమాబాద్ కివీ పాఠశాల వారి ఆధ్వర్యంలో తమ పాఠశాల లలో చదువు తున్న విద్యార్థుల కు వారి తల్లితండ్రుల కు నేటి సమాజంలో విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రుల పట్ల పాఠశాలలు పోషించాల్సినటువంటి పాత్ర గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు హ్యాపీ పేరెంట్స్ హ్యాపీ కిడ్స్ అనేటువంటి అవగాహన సదస్సు ను ఎస్ఆర్ఆర్ తోటలోని దుర్గా గార్డెన్స్ నందు సోమవారం నిర్వహించారు. సుమారు 400 మంది విద్యార్థులు వారి తల్లితండ్రులు ఈ అవగాహన కార్యక్రమం పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ మరియు బిజినెస్ కోచ్ అయినటువంటి రమేష్ దడిగల తో అవగాహన కల్పించడం జరిగింది. తల్లిదండ్రులు వారు పోషించాల్సినటువంటి పాత్ర విద్యార్థుల పట్ల వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏ లాంటి దురాలవాట్లకు లోను కాకుండా మరియు ఇంటి వద్ద బయట ఎలా మనము వారిపై శ్రద్ధ తీసుకోవాలలో వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసి రజిని అధ్యాపక బృందం మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు



## ఎంపీ వద్దిరాజు రైల్వే బోర్డు ఛైర్మన్‌తో సమావేశం

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి ఖమ్మం జిల్లాలో నెలకొన్న సమస్యలపై రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ తో సమావేశమై చర్చించారు. ఎంపీ రవిచంద్ర ఢిల్లీలోని రైల్ నిలయంలో సోమవారం ఆయన్ను కలిసి తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో నెలకొన్న సమస్యల గురించి ప్రస్తావిస్తూ వినతిపత్రం అందజేశారు. పలు రైల్వేస్టేషన్ల ఆధునీకరణ, కొత్తగా ప్లాట్ ఫారంల ఏర్పాటు,పాత వాటి విస్తరణ, కోవిడ్ కు ముందు రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించడం,అదనపు హాల్టింగ్ లు,మరిన్ని రైలు సర్వీసులను ప్రారంభించడం తదితర అంశాలపై ఎంపీ రవిచంద్ర బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ తో చర్చించారు.ఎంపీ వద్దిరాజు ప్రస్తావించిన అంశాల పట్ల ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీనిచ్చారు.



పటాన్చెరు డివిజన్ పరిధిలోని పౌరసరఫరాల శాఖ గోదాం (మండల్ లెవెల్ సప్లై పాయింట్) ఆవరణలో నిర్మించ తలపెట్టిన తూనికల కాంట నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులుగూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు, ఎం ఎల్ ఎస్ పాయింట్ ఇన్చార్జి హాజి, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

– పటాన్ చేరు (వాయిస్ టుడే న్యూస్)

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో కాంగ్రెస్ పార్టీ ఎం ఎల్ సి అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తో పాటు ఇతర మంత్రులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్ ,శంకర్ నాయక్, విజయశాంతి,నామినేషన్ వేయగా వారికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మద్దతు తెలియజేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## వీరన్న భద్రకాళి జాతర వేడుకల్లో పాల్గొన్న బీర్లఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– బొమ్మలరామరం మండలం చీకటి మామిడి గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీశ్రీశ్రీ వీరన్న భద్రకాళి లక్ష్మణ్ జీల జాతర (వీరభద్రస్వామి భద్రకాళి)వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అనిత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.





## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, మార్చి -10 ( వాయిస్ టుడే): అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, పరిశీలించి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బేతిని అప్పారావు చీపురికుంట చెరువు (సర్వే నెంబర్ 280 లో 6 ఎకరాల 1 గుంట)కు నిధులు కేటాయించి పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, రక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కోరగా మండల తహసిల్దార్, నీటి పారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

రఘునాథ పాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్ రావు తన సంతకం ఫోర్జరీ చేసి సర్వ్ నెంబర్ 284 లో 38 గుంటల తప్పుడు డాక్యుమెంట్ తయారు చేసి పాస్ బుక్ పొందటంపై విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రఘునాథపాలెం మండలంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా సర్వే నెంబర్ 161 నందు ఉన్న పట్టా భూమిలో 1981 సంవత్సరంలో ఇల్లు కట్టుకొని ఉంటున్నానని, ఈ ఇంటి స్థలం నిషేదిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే జయంతిని, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### ఆమెకు భారతరత్న ఇవ్వాలి : చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు

ఖమ్మం, మార్చి 10 ( వాయిస్ టుడే) : సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయ్ కుమార్ అధ్యక్షతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పూలే ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు . ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జయంతిని , వర్ధంతిని నిర్వహించాలని , స్కూళ్లలో , కాలేజీలలో చిత్రపటాలు ఏర్పాటు చేయాలని , ఆమెకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆమె గొప్ప సంఘ సంస్కర్త , ఉపాధ్యాయిని , రచయిత్రి , నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు . సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగి మహిళకు ఆదర్శంగా నిలిచారు . భర్త జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించడానికి కృషి చేశారు . అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మహిళ . భయంకరమైన ప్లేగు వ్యాధి తో బాధపడుతున్న వారికి సేవ చేస్తూనే మరణించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు , జిల్లా సెక్రటరీ మిర్యాల నాగరాజు , యం.బి.సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాసాటి హనుమంత రావు , జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య , జి.వెంకన్న , రమేష్ , సుదర్శన్ , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు కొరివి ధనలక్ష్మి , యన్. సుజాత , తీగల రాము తదితరులు పాల్గొన్నారు .



## కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మనకొండూర్, మార్చి 10 (వాయిస్ టుడే): మానకొండూర్ మండల కేంద్రంలోని వివిధ కాలనీల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు.రాజీవ్ నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఇక్కడ రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోస్టాఫీస్ ప్రాంతంలోని ఎస్సీ కాలనీ మంచినీటి బావిని పరిశీలించారు. బావికి గాజులు వేయాలని,అలాగే కాలనీలో అదనంగా రెండు బోర్లు వేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం బుడిగెజంగాల కాలనీల్లోనూ పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ కుమార్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,కోండ్ల సురేష్, కనకం అశోక్, రామిడి శ్రీనివాస్,మడుపు ప్రేమ్ కుమార్,మీస సత్యనారాయణ,కనకం కుమార్,బండి మల్లేశం, గుడాల మహేందర్, మహమూద్, రాజేశం, నాగిశెట్టి రాజయ్య, రాములు,తోట శ్రీనివాస్, సాయిరి దేవయ్య, బోళ్ల మురళీధర్,మల్లికార్జున్ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై మార్చి 20 వరకు సర్వేలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, మార్చి 10 ( వాయిస్ టుడే )బీ ప్రజా సమస్యలపై ఈ నెల 10 నుండి 20 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నామని, మార్చి 20 నుండి 30 వరకు ఆయా మండల, ము న్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నా ఇంతవరకూ ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాలు రేషన్ కార్డు లేకపోవడంతో చాలా కుటుంబాలకు అమలు కావడం లేదన్నారు. రుణమాఫీ నాలుగు ధఫాలుగా చేసినా ఇంకా పూర్తి కాలేదన్నారు. రైతుభరోసాది అదే

పరిస్థితి అన్నారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయడానికి ఉపాధి హామీ పనులకు లింక్ పెట్టడం వల్ల చాలా మంది నష్టపోనున్నారన్నారు. 18 ఏళ్లు నిండిన మహిళలకు 2500 రూపాయల పథకం ఇంకా ప్రారంభం కాలేదన్నారు. కౌలు రైతులకూ భరోసా ఇస్తామని చెప్పారే తప్ప అమలుకుపూనుకోలేదన్నారు. సన్న రకాల బోనస్ ఇంకా పెండింగ్లో చాలా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని చెబుతున్నారే తప్ప ఎక్కడా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదన్నారు. ఆరుగ్యారంటీల అమలు కోసం రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లి సిపిఎం కార్యకర్తలు సర్వే చేయనున్నారని తెలిపారు. సోమవారం నుండి 20వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, అనంతరం 20 నుండి 30 వరకు మండల, మున్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు జరుగతాయన్నారు. భూభారతి బిల్లును అమలు చేసి భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. రఘునాథపాలెం మండలం శివాయిగూడెం కాలనీలోని పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. 2012లో 3 వేల మందికి అక్కడ పట్టాలు ఇచ్చారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాటి పట్టాలను రద్దు

చేయాలని చూడగా ఆందోళనలు చేశామన్నారు. ఇల్లు కట్టని వారి పట్టాలు రద్దు చేస్తామని అధికారులు చెబుతున్నారని, ఇంకా 900 మంది ఇల్లు కట్టుకోలేదని అన్నారు. వీరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.- వారబంధిని రద్దు చేయాలి నీటి సరఫరా లేక సాగర్ ఆయకట్టు ఎండిపోతోందని, వెంటనే వారబందీ పద్ధతిని రద్దు చేయాలని నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గోదావరి జలాలు ఎన్ఎస్పికి రావడంతో వైరా నుండి సత్తుపల్లి ప్రాంతానికి ఇబ్బంది లేదని, బిబిసి కెనాల్ కింద పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. వెంటనే వారబందీ పద్ధతిని రద్దు చేసి నిరంతరం నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పల్లెల్లో పాలన అస్తవ్యస్థంగా ఉందని, వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎ%శీ% రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మైనారిటీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేసిన అడ్వకేట్ సాదిక్ షేక్



ఖమ్మం , మార్చి 10 ( వాయిస్ టుడే ) : అన్నమయ్య జిల్లా రాయచోటి లో జరిగిన మత ఘర్షణ లు ఎంతో గర్హనీయం, చాలా బాధాకరం , అన్నదమ్ముల వలె కలిసి ఉండే హిందూ ముస్లిం ల మధ్య మత చిచ్చు విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిని పోలీసు వారు నిఘా సంస్థలు గుర్తించి కఠినంగా శిక్షించేలా చూడాలని సాదిక్ షేక్ కమిషన్ ను కోరారు . ఆంధ్ర రాష్ట్ర డీజీపీ , రాయలసీమ రేంజి ఐజి , అన్నమయ్య జిల్లా ఎస్పీ , కలెక్టర్ , కడప అన్నమయ్య జిల్లా జైల్ అధికారులను పార్టీ గా చేసి విచారణలు వేగవంతం చేసి సత్వర న్యాయం చేయాలని అన్నరు . ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ నమాజు ఖురాన్ పఠనం తో దాన ధర్మాలు చేసే నెలలో మైనారిటీ సమాజం వారిని ఇబ్బందులకు గురి చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉండొచ్చు అని తెలిపారు . సామాజిక మాధ్యమాల్లో వివాదాస్పద పోస్టింగ్ ల నుండి దూరంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు . ప్రతిఒక్కరూ కుల మత రాజకీయాలకు అతీతంగా ఖండించాలని , శాంతి ఐక్యత మరియు సాధారణ పరిస్థితులు ఏర్పడే లా బాధ్యత కలిగిన పౌరులు గా వ్యవహరించాలని హితవు పలికారు . మైనారిటీ కు చెందిన వారిని ప్రార్థన కొరకు వెళ్లిన అమాయకులను 500 పైగా అనుమానితులు గా చేర్చడం బాధాకరమని , విచారణలు , అనుమానితులు అంటూ ఇప్పటి వరకు 70 మందికి పైగా అరెస్టు లు చేయడం అందులో మైనర్లు కూడా ఉండటం పై సాదిక్ షేక్ విచారం వ్యక్తం చేశారు . డిజిటల్ టెక్నాలజీని వాడుతూ నిందితులను గుర్తించి విచారణలు చేపట్టాలని అనుమానితులు గా ప్రతి ఒక్కరినీ అరెస్టు లతో, హింసించరాదని కోరారు . పోలీసులు ఫైల్ చేసిన ఎఫ్ ఐ ఆర్ రిపోర్ట్ లలో ఆర్ఎస్ఎస్ విహెచ్పి సంస్థల సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు గొడవ జరుగుతున్న ద్యూటీ సి కంప్లయింట్ చేయడం పై లోతైన విచారణ చేయాలని తెలిపారు . ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ కమిషన్ పై పూర్తి నమ్మకం ఉందని రాజ్యాంగ బద్ధమైన పదవి లో ఉన్న డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ తో ఫోన్ లో కూడా రాయచోటి ఘటన పై వివరించడం జరిగిందని , మంగళగిరి ఆఫీస్ సందర్శించి మైనారిటీ కమీషన్ సెక్రటరీ నిజాం ఉద్దీన్ కి ఫిర్యాదు అందించడం జరిగింది అని , పోలీసు విచారణ పూర్తి అయ్యేవరకు రాయచోటి ప్రజలు అధికారులకు , యంత్రాంగానికి సహకరించాలని కోరారు . త్వరలో రాయచోటి పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శ చేస్తానని , ధైర్యం చెబుతూ సమ్మాన్ ఎన్జీవో తరపున న్యాయపరంగా సామాజికంగా పూర్తి సహాయసహకారాలు అందిస్తానని పేర్కొన్నారు .



## రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్‌ను ఆవిష్కరించిన శాతవాహన యూనివర్సిటీ విసి ఉమేష్ కుమార్

కరీంనగర్, మార్చి 10 (వాయిస్ టుడే): ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, యువ వీర కిశోరాల బలిదాన దినోత్సవం సర్దార్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని నిఫా ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈనెల 16 నుండి 23వ తేదీ వరకు చేపట్టనున్న రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ను శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు దేశం కోసం,బ్రిటిష్ పాలన కబంధహస్తాల నుండి దేశాన్ని రక్షించుకోవడానికి ప్రాణాలర్పించి, త్యాగధనులైన ఎందరో మహానుభావులు ఉన్నారని , వారు దేశం కోసం చేసిన త్యాగాలు మరవలేవన్నారు. వారి స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అలాగే దేశ సమైక్యత,సమగ్రతను కాపాడుతూ సాంస్కృతిక సాంప్రదాయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. నిఫా అధ్యక్ష,కార్యదర్శులు కే యాదవ రాజు,కోలగాని శ్రీనివాస్ లు స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో,భారతదేశంలో 28 రాష్ట్రాలు,6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో మార్చి16 నుండి 23 వరకు అంతర్జాతీయ రక్తదాన శిబిరాల నిర్వాహనకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ , నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ ఆక్టివిటీస్, వివిధ కళాశాలల జాతీయ సేవా పథక బాధ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్స్, వివిధ స్వచ్ఛంద సంఘాలు, యువజన సంఘాల సహకారంతో 150 రక్తదాన శిబిరాలను తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ జె రవికుమార్, ఓఎస్డి.డి ఆర్ హరికాంత్, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ గోపికృష్ణ,నిఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి పాల్గొన్నారు.

# విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, మార్చి -10 ( వాయిస్ టుడే) : విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. లో రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు సర్వీస్ అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ప్రతిరోజు చేయాల్సిన విధులు, బాధ్యతలను పక్కాగా నిర్వహించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని, రెవెన్యూ శాఖలో నిష్ణాతులైన ట్రైయినర్లు అందించే రెండు రోజుల పాటు శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.

ప్రజలకు సేవలు అందించే సమయంలో మనం చేయాల్సిన ప్రతి పనికి ఖచ్చితమైన రూల్ పొజిషన్ ఫాలో కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు, వివిధ పనుల కోసం జారీ చేసే మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మన విధి నిర్వహణతో ప్రజలకు ఏ విధంగా సహాయం అందిస్తామనే ధోరణిలో మన ఆలోచనలు ఉండాలని, ప్రజలతో మమేకం అవుతూ పనిచేసే రెవెన్యూ శాఖ చాలా కీలకమైందని, 250 సంవత్సరాల చరిత్ర మన శాఖకు ఉందని, అందరికంటే అధికంగా ఫోకస్ మనపై ఉంటుందని అన్నారు. రెవెన్యూ చట్టాలు, రెవెన్యూ వ్యవస్థ పట్ల పూర్తిగా అవగాహన ఉండాలని అన్నారు. క్షేత్రస్థాయి పరిధిలో ఎప్పటికప్పుడు గమనిస్తూ నూతన పద్ధతులను త్వరగా అర్థం చేసుకోవాలని, సమస్యాత్మక పరిస్థితులలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

భూ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని, మనకు వచ్చే ప్రతి దరఖాస్తును చట్టం ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, భూ లావాదేవీల పరిష్కారంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని, నియమ నిబంధనలకు అనుగుణంగా విధులను నిజయితీగా చేయాలని అన్నారు. మనం చేసే మంచి పని ప్రజలందరికీ ఉపయోగపడాలని, మన పేరు గుర్తు లేకపోయినా, మన పని శాశ్వతంగా గుర్తుంటుందని అన్నారు. నిజాయితిగా పని చేయాలని, ఒకసారి దారి తప్పితే అస్థిత్వం కొల్పోతామని, కాగితాల మీద మాత్రమే ఆధారపడకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను తెలుసుకుంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజల కోసం మాత్రమే మనం ఉన్నామని గుర్తుంచు కోవాలని అన్నారు.

విధి నిర్వహణలో ఎప్పుడు ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హెల్త్, ఫ్యామిలీ, వర్క్, వర్షిప్ లను సమాంతరంగా బ్యాలెన్స్ చేయాలని అన్నారు. అనంతరం పని ప్రదేశాల్లో ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ మెరుగ్గా పని చేసేందుకు వీలుగా కార్యాలయాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, విశ్రాంత ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సురేష్ పొద్దర్, కలెక్టరేట్ పర్యవేశకులు టి. కరుణాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రబీ సాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సి.ఎస్.

ఖమ్మం , మార్చి -10 ( వాయిస్ టుడే ): రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావులు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో కలిసి క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం జరగకుండా, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.



రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్ధవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు.

జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు.

రాజకీయ దురుద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన అధికారులు, కలెక్టర్ లు వెంటనే స్పందించి ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు.

వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద, 37 లక్షలు బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు.

రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు.

భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నవాటిని పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసినా భూగర్భ జలాలు తగ్గిపోవడానికి వరి పంట అధికంగా వేయడమే కారణమని, ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు, ఐదు ఎకరాలలో ఆయిల్ పామ్ పంట పండుతుందని, ప్రతి జిల్లాలో అనుకూలమైన నేలలుఉన్నాయని, వీటిలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. బోర్ వెల్, నీటి ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాల్లో రాబోయే సంవత్సరం పంటల మార్పిడి విధానం తప్పనిసరిగా చేయాలని, ఆయిల్ పామ్, హార్టికల్చర్ పంటల వైపు రైతుల దృష్టి మార్చాలని మంత్రి తుమ్మల తెలిపారు.

ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీలు విడుదల చేశామని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వార్తాపత్రికల్లో వచ్చే తప్పుడు వార్తలకు స్పందించడంతో పాటు, జిల్లాలో రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు, సాగు అవుతున్న పంట వివరాలు, నీటి సరఫరా చేసి కాపాడిన పంట వివరాలు కూడా పత్రికల్లో ప్రచురించేలా చూడాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం ఆందోళనలు చేయడం, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ లు వాసంతి, వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రని ప్రారంభించిన అధికారులు

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 10 : చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు అధికారులు బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రం రిబ్బన్ కట్ చేసి ప్రజలకు మిల్డర్ వాటర్ తో చలివేంద్రం ఏర్పాటు చేసిన ఫౌండేషన్ సభ్యులు ఇట్టి కార్యక్రమానికి ఎస్సై ప్రభాకర్ ఎంపీడీవో పూర్వ చంద్రకుమార్ రమేష్ ఇట్టి కార్యక్రమానికి గ్రామ పెద్దలు వచ్చేసిన సుతార్. రమేష్. బాసెట్టి నాగయ్య. తోట రమేష్. అరుణ్. మహేష్ తదితరు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్‌లో చేరికలు

## సభ్యత్వ నమోదుకు భారీ స్పందన



ఖమ్మం , మార్చ్ 10 ( వాయిస్ టుడే ): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు సభకు విశేష స్పందన లభించింది. జర్నలిస్టులు తరలివచ్చి సభ్యత్వాలు నమోదు చేయించుకున్నారు. వివిధ జర్నలిస్టు యూనియన్ ల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ లో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు చేరారు. దీనికి ముందు ఖమ్మంలోని కాల్వొడ్డు జూబ్లీ క్లబ్ నుంచి రోటరీ నగర్ లోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జూబ్లీ క్లబ్ వద్ద ఈ ర్యాలీని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య జెండా ఊపి ప్రారంభించారు. సభా ప్రారంభానికి ముందు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఇటీవల కాలంలో మృతి చెందిన జర్నలిస్టులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాజశేఖర్, పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కోశాధికారి ఆర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, టీడబ్ల్యూజేఎఫ్ లో నూతనంగా చేరిన సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, ఎగినాటి మాధవరావు, మానుకొండ రవి కిరణ్, కొత్త యాకేష్, కూరాకుల గోపీ, జానీపాష, తాళ్ళూరి రమేష్, పెండ్ర అంజయ్య, రాంపుడి నాగేశ్వరరావు, కొమెర వెంకటేశ్వర్లు, మధుశ్రీ, సంజీవరావు, సుభానీ, మాధవరావు, అయ్యప్ప తదితరులు ప్రసంగించారు. మొత్తం 196 మందికి పైగా జర్నలిస్టులు తొలిరోజు సభ్యత్వం తీసుకున్నారు. మొత్తం 285 మంది జర్నలిస్టులు సభకు హాజరయ్యారైనట్లు పేర్లు నమోదు చేసుకున్నారు.

ఓ రెండు జర్నలిస్ట్ యూనియన్లు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి వత్తాసు కొడుతూ.. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య ఆరోపించారు. నాయకులుగా లబ్ధి పొందుతూ.. జర్నలిస్టుల సమస్యలపై స్పందించకుండా... నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే టీడబ్ల్యూజేఎఫ్ ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. కొందరు నాటి, నేటి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యలను గాలికి వదిలి ప్రభుత్వాల వద్ద సైంధవుల పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. యూనియన్ నిర్మాణపరమైన అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇంత భారీగా తరలివచ్చి సభ్యులుగా చేరిన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హామీ ఇచ్చారు. నియంత పోకడలను వ్యతిరేకిస్తూ 2006లో ఫెడరేషన్ ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటి వరకు టీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న పోరాటాలను జర్నలిస్టులు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ప్రతి సమస్యపై నికరంగా పోరాడేది ఒక్క టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అన్నారు. ఖమ్మంలో ఇంత భారీ సంఖ్యలో జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరటం హర్షనీయమని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో ఖమ్మం జర్నలిస్టులను మభ్య పెట్టే రీతిలో కొందరు వ్యవహరించారని ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ ఆరోపించారు. వాస్తవాలను జర్నలిస్టులకు వివరించి వారిలో చైతన్యం తీసుకొచ్చేలా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవహరించిందని పేర్కొన్నారు. వందల సంఖ్యలో సభ్యత్వం తీసుకొని టీడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకూ యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే రియల్ ఫైటర్స్ టీడబ్ల్యూజేఎఫ్ లో చేరేందుకు ముందుకు రావడం గర్వకారణం అని నూతనంగా యూనియన్ లో చేరిన సయ్యద్ ఖదీర్ , దువ్వా సాగర్ వ్యాఖ్యానించారు. ప్రశ్నించే తత్వం ఉన్న జర్నలిస్టులను కొన్ని యూనియన్లు తట్టుకోలేని స్థితిలో ఉన్నాయని అన్నారు. వృద్ధ జంబూకాలున్న ఆ రెండు యూనియన్ ల నేతలు జర్నలిస్టుల ప్రయోజనాల కన్నా సుప్రయోజనాలకే విలువనిస్తున్నారని వ్యాఖ్యానించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా.. ఏ సమయంలోనైనా ఫోన్ చేస్తే ఇట్టే వచ్చి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకత్వం టీడబ్ల్యూజేఎఫ్ చేరే జర్నలిస్టులకు కండువాలు కప్పి స్వాగతించారు. రాష్ట్ర నాయకుల ను సన్మానించారు. నాయకులంతా ఐక్యతను చాటుతూ సమిష్టి అభివాదం చేశారు. సభ ప్రారంభానికి ముందు యూనియన్ కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు అతిథులను వేదిక మీదకు ఆహ్వానించారు. చివరిలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాగుల్ మీర, విష్ణు, శ్రీధర్, రామకృష్ణ నాయక్, నాగమణి, రామచంద్రమూర్తి, పాష, అర్షద్, ఉపేందర్, ఫయాజ్, శరత్, సతీష్, రిషి, మూర్తి, నర్సింహారావు, పత్తి శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

### లోక్ సభలో ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం బ్యూరో, మార్చ్ 10 ( వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తృతంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపడుతోందని.. ఇక్కడ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. ఈ మేరకు సోమవారం 377 నిబంధన కింద మాట్లాడారు.

**ఎంపీ గారు పార్లమెంట్‌లో కోరిన వివరాలు ఇలా..**

తెలంగాణ ప్రభుత్వం పంటల వైవిధ్యీకరణ వ్యూహంలో భాగంగా పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం 91,200 హెక్టార్లు సాగులో ఉండగా, ఏటా 40,000 హెక్టార్ల వరకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

ఆయిల్ పామ్ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా మార్చడం, జాతీయ ఆహార చమురు సరఫరాలో గణనీయంగా దోహదపడటం ఈ కార్యక్రమం లక్ష్యం.

ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ (%×జూా=-××ూా=%) ఆయిల్ పామ్ పరిశోధనను నిర్వహిస్తున్న ఏకైక జాతీయ సంస్థ.

తెలంగాణ విస్తరణ ప్రణాళికల దృష్ట్యా, రైతులకు శాస్త్రీయ సహకారం అందించడానికి రాష్ట్రంలో ఆయిల్ పామ్ పరిశోధన కోసం ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా అవసరం.

తెలంగాణ ప్రభుత్వం పరిశోధన మరియు అభివృద్ధికి అవసరమైన భూమిని కేటాయించడానికి మరియు అవసరమైన సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది.

నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ పామ్ సుస్థిర వ్యవసాయానికి మద్దతునిస్తూనే, నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని ప్రోత్సహిస్తుంది. కావున, గౌరవనీయులైన వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రిని దీని ఏర్పాటుకు అవసరమైన చర్యలను చేపట్టాల్సిందిగా కోరుతున్నాను.

## గేమ్ ఛేంజర్ బండి సంజయ్ కుమార్!

### ఉత్తర తెలంగాణలో బీజేపీకి మ్నెదటి అడుగు

### 317 జీవోని ప్రధాన ఎజెండాగా మార్చిన బండి సంజయ్



కరీంనగర్, మార్చి 10 (వాయిస్ టుడే): తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గణనీయమైన విజయం సాధించింది. ఈ విజయానికి ప్రధాన కారణంగా బండి సంజయ్ కుమార్ వ్యూహాలను విశ్లేషించవచ్చు. గతంలో 317 జీవోకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన బండి సంజయ్,అప్పట్లో ప్రభుత్వం అరెస్టు చేసినప్పటికీ, ఆ అంశాన్ని మళ్లీ ఎన్నికల ప్రధాన ఎజెండాగా మార్చారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రజల్లో గట్టి మెసేజ్ వెళ్లేలా స్ట్రాటజీలు అమలు చేసి, ఓటర్లను ఆకర్షించడంలో విజయాన్ని సాధించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ విజయానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా మల్క కొమురయ్య గెలుపును చూడవచ్చు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన మల్క కొమురయ్య ఫస్ట్ ప్రిఫరెన్స్ ఓట్లతోనే గెలిచారు. బీజేపీ హైకమాండ్ ముందుగానే ఈ గెలుపును ఊహించి, బండి సంజయ్‌కు కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా బండి సంజయ్ గెలుపు కోసం వ్యూహాలు రచించారు. ప్రతి 25 మంది ఓటర్లకు ఓ ఇన్‌చార్జ్‌ను నియమించడం, మూడు నెలలుగా నిరంతర ప్రచార కార్యక్రమాలు, ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లతో నేరుగా కలుసుకుని మద్దతు కూడగట్టడం, కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచేలా వ్యూహాత్మక ప్రచారం, ఈ వ్యూహాలతో బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడం కాషాయదళానికి మరింత బలం చేకూర్చింది. ఈ విజయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ ప్రజలకు, బీజేపీ నేతలకు అభినందనలు తెలిపారు. తెలంగాణలో బీజేపీ బలపడుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బండి సంజయ్ వ్యూహం భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.



## మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### మిషన్ భగీరథ అధికారులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి ఆదేశం

మానకొండూరు, మార్చి 10 (వాయిస్ టుడే): వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మానకొండూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవిలో మంచినీటి సమస్య నివారణ కోసం అధికారులు అప్రమత్తంగాఉండాలన్నారు. గ్రామాల్లో మంచినీరు సరఫరా చేసేందుకు కృషి చేయాలన్నారు. నీటి సరఫరాలో సమస్య ఎదురైనప్పుడే వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. నీటి ఎద్దడి ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మంచినీరు వృథాచేయొద్దని, ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజినీర్ కె.రాములు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, గ్రిడ్ కార్యనిర్వాహక ఇంజినీర్ జె.రాంకుమార్, ఇంట్రా కార్యనిర్వాహక ఇంజినీర్ పి.అంజన్ రావు, మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ ప్రసాద్ కుమార్, ఇంట్రా డీఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ అనిల్ కుమార్, ఇంట్రా ఏఈ వి.నవీన్, ఎంపీవో కిరణ్ పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో వ్యక్తి దారుణ హత్య

కరీంనగర్, మార్చి 10 (వాయిస్ టుడే): కరీంనగర్ నగరంలోని పోచమ్మ వీధి సమీపంలో ఓ కిరాయి ఇంట్లో నివాసముండే రాము అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో ఈ హత్య రెండు రోజుల క్రితం జరిగినట్లు గుర్తించారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



## సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలి

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 10: సైబర్ నేరాల పట్ల ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర చెప్పారు. సోమవారం ఆయన ఎస్పీగా పదవీ బాధ్య తలు తీసుకున్న ఈ సందర్భంగా ఆయనను కామారెడ్డి రూరల్ ఎస్ఐ రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాల నివారణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## నిజాయితీ చాటుకున్న సీనియర్ జర్నలిస్టు ప్రభు

కామరెడ్డి వాయిస్ టుడే మార్చ్ 10 : కామారెడ్డికి చెందిన జర్నలిస్ట్ ప్రభు నిజాయితీ చాటుకున్నాడు. సిరిసిల్ల రోడ్డులో వేములవాడ నుంచి కామారెడ్డికి వస్తున్న ఆర్టీసీ బస్సులో ఓ వ్యక్తికి సంబంధించిన బ్యాగ్ కింద పడిపోయింది. దీంతో ప్రభు ఆ బ్యాగును పోలీస్ స్టేషన్ లో అప్పగించగా బాధితునికి బ్యాగ్ అందించారు. సదరు వ్యక్తి జర్నలిస్టు ప్రభుకు కృతజ్ఞతలు తెలిపారు.



## మున్సిపల్ కార్మికులు నిబద్ధతతో పనిచేయాలి

కామారెడ్డి వాయిస్ టుడే : పట్టణంలోని మున్సిపాలిటీలో కొందరు పారిశుధ్య కార్మికులు పని చేయకుండా వేతనాలు తీసుకుంటున్నారని, ఈ విషయమై మార్పు రావాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల కార్మికులు, యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులు నిబద్ధతతో పని చేయాలని, లేకుంటే విధుల నుంచి ఉన్నతాధికారులు తొలగిస్తారని హెచ్చరించారు. అవుట్ సోర్సింగ్ కార్మికులు కొందరు ఇన్ ఫార్మర్లుగా మాత్రమే పనిచేస్తున్నారని, తీరు మార్చుకోవాలని సూచించారు. ఏ అధికారి ఇళ్లలోనూ కార్మికులు పనిచేయవద్దని చెప్పారు. కార్మికులకు జీతాలు ఈఎస్ఐ, పీఎఫ్ పూర్తయిన తర్వాతే బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

## కామారెడ్డి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాజేశ్ చంద్ర



కామారెడ్డి వాస్ టుడే మార్చ్ 10: కామారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా యం. రాజేశ్చంద్ర సోమవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిధిలోని ప్రజలకు, పోలీసులకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. చట్ట పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తానన్నారు. ప్రజల భద్రత, రక్షణే తన ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 10: సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (101) ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై రసమయి తప్పుడు ఆరోపణలు

### బురదజల్లడం మానకుంటే భరతం పడతాం

### గోసి గొంగడితో వచ్చిన రసమయికి కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?



తిమ్మాపూర్, మార్చి 10 (వాయిస్ టుడే): మానకొండూర్ శాసనసభ్యుడు డబ్బుల కోసమే సహకార సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు.ఎల్ఎండీ కాలనీలో క్యాంపు కార్యాలయ ఆవరణలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రసమయి అసత్య ఆరోపణలను తూర్పారబడ్డారు.సింగిల్ విండో చైర్మన్లను డబ్బు డిమాండ్ చేసినట్టుగా నిరూపించాలని వారు రసమయికి సవాలు విసిరారు.రసమయి బాలకిషన్ నోటికొచ్చినట్టు మాట్లాడటం ఇకనైనా మానుకోనుకోవాలని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై అవాకులు చెవాకులు పేలితే నాలుక చీరేస్తామని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ హెచ్చరించారు.అమవాసకో, పున్నానికో వచ్చి పోయే రసమయి వచ్చినప్పుడల్లా ప్రెస్ మీట్లు పెట్టి ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం ఆయనకు పరిపాటిగా మారిందని విమర్శించారు.అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న కవ్వంపల్లి సత్యన్నారాయణ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక సహించబోమని, తగిన శాస్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. 25 లక్షలకు సింగిల్ విండో చైర్మన్,5 లక్షలకు వైస్ చైర్మన్ పదవులు ఇప్పించిన రసమయి నీతులు వల్లించడం అసహ్యంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.గోసి గొంగడితో వచ్చిన రసమయి బాలకిషన్ కోట్లు విలువ చేసే ఆస్తిపాస్తులు ఎలా సంపాదించాడో చెప్పాలని జిల్లా సహకార కేంద్రబ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి డిమాండ్ చేశారు.ఇది ముమ్మాటికీ అక్రమ సంపాదనే తప్ప నీతివంతంగా సంపాధించలేదని ఆయన స్పష్టం చేశారు.అవినీతి అక్రమాలకు పాల్పడే రసమయి అవినీతి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా, దోంగే దొంగ దొంగ అంటూ అరచినట్టుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.రసమయి అకృత్యాలను,ఆయన వికృత చేష్టలను దగ్గరగా తాను చూశానని, యాటలకు,కోళ్లకు కక్కుర్తిపడే వ్యక్తి అని ఆయన విమర్శించారు. మానకొండూర్ నియోజవర్గంలో 12 సహకార సంఘాలు ఉన్నాయని, వీటిలో 7 సంఘాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ఆ సంఘాల చైర్మన్ల స్థానంలో తాజాగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని కోటి వివరించారు. వాస్తవాలు తెలుసుకోకుండా డబ్బుల కోసం సదరు సంఘాల చైర్మన్లను ఎమ్మెల్యే వేధింపులకు గురి చేస్తున్నట్టుగా రసమయి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.ఎమ్మెల్యేగా ఉన్న పది సంవత్సరాల పాటు రైతుల పాలిట నిర్దయగా వ్యవహరించిన బాలకిషన్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం, పంటలు ఎండిపోతున్నాయని గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. వర్షాకాలంలో కంటే ఈసారి ఎక్కువ యూరియాను రైతులకు అందించామని, వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యేను బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.పోరండ్ల సింగిల్ విండో చైర్మన్ గా చేస్తానంటూ తన వద్ద 20 లక్షలు తీసుకొని మోసం చేశారని తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి ఆరోపించారు. 40 లక్షలు డిమాండ్ చేయగా, తాను 20 లక్షలు మాత్రమే ఇవ్వగలుగుతానని,అది కూడా భూమి అమ్మి ఇవ్వాల్సి ఉంటుందని చెప్పానని,డబ్బులు తీసుకున్న రసమయి తనకు కాకుండా 30 లక్షలు ఇచ్చిన వ్యక్తికి సింగిల్ విండో చైర్మన్ పదవి ఇప్పించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. వంచనలకు పాల్పడే రసమయి నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.ఎమ్మెల్యేగా పదేళ్లపాటు కొనసాగిన రసమయి బాలకిషన్ విలువలకు పాతరేశారని, ఆయనో రాజకీయ అజ్ఞాని అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయన ఏనాడూ హుందాగా వ్యవహరించలేదని,తనకు ఉన్న అవలక్షణాలన్నీ ఇతరుల్లో ఉన్నాయనుకొనే భ్రమలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై తప్పుడు ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సహకార సంఘాల్లో గోల్ మాల్ కు పాల్పడిన చైర్మన్లను తప్పిస్తే తప్పేంటని ఆయన సూటిగా ప్రశ్నించారు.రసమయికి ప్రజాసేవ కన్నా డబ్బు సంపాదనపైననే యావ ఎక్కువ అని సెస్ మాజీ డైరెక్టర్,ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి విమర్శించారు.డబ్బు కోసం ఏమైనా చేయగలుగుతాయని, ఈ విషయంలో తన,మన అనే తేడాలు,మినహాయింపులు ఉండవని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎవరెవరి వద్ద డబ్బులు తీసుకొని పదవులు ఇప్పించారో అందరికీ తెలుసుని, రసమయి చెప్పే మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి (గన్నేరువరం), బి.రాఘవరెడ్డి (ఇల్లంతకుంట), పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కనకం అశోక్, గోపు శ్రీనివాస్ రెడ్డి,మామిడి అనిల్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారు రమేశ్,కొత్త తిరుపతిరెడ్డి, చెన్నబోయిన రవి, కుంటి మల్లేశం,ద్యావ శ్రీనివాస్ రెడ్డి,మాడ తిరుపతి రెడ్డి, ఒగ్గు దామోదర్,పులి కృష్ణ, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, లింగాల మల్లారెడ్డి,బొడ్డు సునిల్,మాతంగి అనిల్, పోలు రాము, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి పాల్గొన్నారు.



## చొప్పదండి సొసైటీలో జనరిక్ మందుల దుకాణం ప్రారంభం

చొప్పదండి, మార్చి 10 (వాయిస్ టుడే): ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నడిచే జనరిక్ మెడికల్ షాపును చొప్పదండి సొసైటీ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి ప్రారంభించారు.చొప్పదండి పరిసర ప్రజలకు అత్యంత తక్కువ ధరకు నాణ్యమైన ఔషధాలు అందించడానికి లాభాపేక్ష లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కట్టుబడి ఉందని,కేవలం చొప్పదండి మండలం వారే కాక చుట్టుపక్కల ఉన్న ప్రజలందరూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రోడ్డులో ఉన్న సంగం మెడికల్ షాపును వినియోగించుకొని, తక్కువ ధరకు మెడిసిన్స్ పొందవచ్చని వెల్మ మల్లారెడ్డి అన్నారు.దేశంలోనే నెంబర్ వన్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంగా ఉన్న చొప్పదండి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిగా తమ పాలకవర్గం ఆధ్వర్యంలో చవక ధరల నాణ్యమైన మందుల దుకాణం ప్రారంభించడం ఆనందకరంగా ఉందని,ఇందుకు అనుమతులు రావడానికి అన్ని విధాలుగా సహకరించి సమన్వయం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి చొప్పదండి మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేంద్ర మోడీ ప్రభుత్వ జనరీక్ మెడికల్ షాపును మొట్టమొదటిసారిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి,ముఖ్య కార్య నిర్వహణ అధికారి తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ లందరికీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలోమండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు,బిజెపి నాయకులు,శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం భూంరెడ్డి,గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం.మాజీ జడ్పీటిసి ఇప్పనపల్లి సాంబయ్య,మాజీ ఎంపీటీసీ లు బత్తుల లక్ష్మీనారాయణ, తోట కోటేశ్,మాజీ సర్పంచ్ లు వెల్మ నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, అర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతి రావు,డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి,కోన్న తిరుపతి రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి,నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ, మంగళారపు మల్లారెడ్డి, సత్తూ నర్సయ్య, లంబు రాజిరెడ్డి, రెవెల్లి బాలయ్య, మాజీ కౌన్సిలర్ లు,దండే కృష్ణ,మాదూరి శ్రీనివాస్ నలుమాచు రామకృష్ణ, రైతులు గుర్రం నంది రెడ్డి రాజశేఖర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాములు మల్లయ్య ,శేఖర్, రవి పాల్గొన్నారు.చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో జనరిక్ మెడికల్ షాపు ఏర్పాటులో తోడ్పాటు అందించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, చొప్పదండి మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డిని సొసైటీ చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించి,శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియ చేశారు.

## సావిత్రి బాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం, విద్యార్థులకు ఆదర్శం

### కాంపెల్లి అరవింద్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు




కరీంనగర్, మార్చి 10 (వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మెయిన్ గేటు ముందు ఉన్న సావిత్రి బాయి పూలే విగ్రహం వద్ద వర్ధంతి సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే (1831-1897) ఒక భారతీయ సామాజిక సంస్కర్త, ఉపాధ్యాయురాలు మరియు మహిళా హక్కుల కార్యకర్త.ఆమె భారతదేశంలో మొట్టమొదటి మహిళా టీచర్ మరియు మహిళల విద్య మరియు సాధికారత కోసం పోరాడారు.ఆమె చేసిన ప్రధాన కృషి మహిళా విద్య సావిత్రిబాయిపూలే తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి1848లోభారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారు.ఆమె బాల్య వివాహాలు, సతి సహితం సామాజిక అన్యాయాలను ఎదిరించింది.మహిళా హక్కులు సావిత్రి బాయి పూలే మహిళల హక్కులను కోరారు,వారిలో ఆస్తి హక్కులు మరియు విద్యా హక్కులు కొరకు పోరాడిన గొప్ప మహిళా సావిత్రి బాయి పూలే అని వారు ఆమెని గుర్తు చేసుకున్నారు.మొదటి పాఠశాలను ప్రారంభించినప్పటి నుండి ఆమె పైన అనేకంగా అవహేళనలు,అవమానాలు చేసినా కానీ ఎప్పుడూ కూడా వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతూ ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచింది. దేశంలో మహిళలు అగ్రస్థానన ఉన్నారు అంటే కారణం సావిత్రిబాయి పూలే చూపినటువంటి మార్గమే ప్రధాన కారణం.ఆమె సంచిలో రెండు జతల బట్టలు తీసుకు వెళ్ళేది విద్యార్థులకు పాఠాలు చెప్పటానికి వెళ్ళే సమయంలో ఆమె పైన అగ్ర కులాల వారు టమాటలతో , కోడిగుడ్ల తోని దాడి చేసినా కానీ ఆమె ఏ మాత్రం కూడా భయపడకుండా ముందుకు సాగి నేటి ప్రపంచానికి ఆదర్శ మహిళగా నిలిచింది. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు ముందుకు వెళ్తూ గొప్ప స్థాయికి చేరుకొని,అందరు చదువుకొని ఉంటే ఆమెకి మనమందరం నిజమైన నివాళులు అర్పించినట్టే అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ నాయకులు శివ, వినోద్, రంజిత్, దీపాక్, పవన్,శివ సాయి,ప్రవీణ్, మహేందర్, కృష్ణ,ప్రవీణ్, సాయి కుమార్, శ్రావణి, శిరీష, హర్ష, మేఘన పాల్గొన్నారు.



## డివిజన్లోని ఇతర ప్రాంత ఓటర్లను తీసివేసి జాబితాను సరిచేయాలి

కరీంనగర్, మార్చి 10 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని14 వ డివిజన్ లో బూతు నెంబర్ 262, 267,341,342, మరియు 343లో గల ఓటర్ జాబితాలో ఇతర ప్రాంతాలకు చెందిన వాళ్లను గుర్తించి ఓటర్ జాబితా నుండి తొలగించాలని కోరుతూ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ కలక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ డివిజన్లో బూతు నెంబర్ 256లో 168 మంది ఇతర ప్రాంతాలకు చెందిన వారు కిరాయికి ఉండి ఖాళీ చేశారని, మరణించిన వారు, వివాహం చేసుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని గుర్తించామని అన్నారు. అదేవిధంగా బూత్ నెంబరు 267లో 144 మంది ఓటర్లు, బూత్ నెంబర్ 341లో 94 మంది,బూత్ నెంబర్ 342లో 148 మందిని, బూతు నెంబర్ 343లో 88 మందిని,గుర్తించమని తెలిపారు.దీనికి సంబంధించిన బూతు నెంబర్లు మరియు క్రమ సంఖ్యను గల పత్రాలను సమర్పించామని కావున వెంటనే తగిన సర్వే చేసి ఇతర ప్రాంత ఓటర్లను తొలగించాలని కలెక్టర్ ను ఈ సందర్భంగా కోరారు.

# గీతవృత్తి చేసే వారందరికీ వెంటనే రక్షణ కవచం ఇవ్వాలి!

## కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్



హైదరాబాద్, మార్చ్ 10(వాయిస్ టుడే ప్రతినిధి వైవి). కల్లుగీత కార్మికుల ప్రమాద నివారణకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయదలచిన కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇచ్చి ప్రమాదాలు నివారించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ లో ప్రమాదానికి గురై వైద్యం చేసుకుంటున్న జనగామ జిల్లాకు చెందిన బాల్నే శ్రీనివాస్ చిట కోడూరు గ్రామం, గోడిశాల శ్రీనివాస్ పెద్ద మద్దూరు గ్రామం, తీగల పరశురాములు గొల్లపల్లి గ్రామానికి చెందిన ముగ్గురిని రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు బోలగాని జయ రాములు, వెంకట నరసయ్య, భాల్నే వెంకట మల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి చౌగాని సీతారాములు, బోయపల్లి సుధాకర్ , పరిదుల భాస్కర్ లు పరామర్శించడం జరిగింది. వీరికి రక్షణ కవచం ఇచ్చి ఉంటే ఈ ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో గోవింద్ అనే గీత కార్మికుడు రక్షణ కవచం వాడడం వల్ల చెట్టు పైనుండి జారినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇప్పుడు వృత్తి సీజన్ అయినందున చాలామంది తాటి చెట్టు పైనుండి జారి పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ స్కీం ప్రారంభించి 9 నెలలు అవుతుంది. కానీ పంపిణీ నత్త నడక నడుస్తుంది. ఇప్పటివరకు 18 వేల మందికి మాత్రమే ఇచ్చారు. ఇంకా 2 లక్షల మందికి పైగా ఇవ్వాల్సి ఉంది. దీనికి తగిన బడ్జెట్ లేకపోవడంతో పంపిణీ మరియు ట్రైనింగ్ నిలిచిపోయాయి. సంబంధిత బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ , ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు చొరవచేసి తగిన బడ్జెట్ కేటాయించి వెంటనే అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

ఈ తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా 360 మంది చెట్టుపై నుండి జారిపడ్డారు. 42 మంది చనిపోయారు. అందరికీ ఇవ్వకపోతే వారి ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది. పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియో ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతాం.

గత మూడు సంవత్సరాల నుండి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురైన వారికి సుప్రజా హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ కి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు తెలియజేసింది. ఈ కాలంలో.66 మందికి ఉచితంగా వైద్యం అందించారు. వారి సేవలు ఇదే విధంగా ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగింది. వారు మాట్లాడుతూ యాదగిరిగుట్టలో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సభలో ఇచ్చిన మాట ప్రకారం ప్రమాదం జరిగిన కల్లుగీత కార్మికులకు ఉచితంగా వైద్య సేవలందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రాజరాజేశ్వరి టెంట్ హౌస్‌ను ప్రారంభించిన వున్నం బ్రహ్మయ్య

పాలేరు, మార్చి 10 (వాయిస్ టుడే ): నేలకొండపల్లి మండలం భైరవనపల్లి గ్రామానికి చెందిన మరికంటి వీరబాబు జిడుగు ఉపేందర్ కు గల శ్రీ రాజరాజేశ్వరి టెంట్ హౌస్ నుసోమవారం తిరుమలాపురం తండా గ్రామంలో ప్ర నేలకొండపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నాం బ్రహ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

యువత స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని, స్వశక్తితో పైకి ఎదగాలనే ఆలోచనతో యువకులు టెంట్ హౌస్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా అభినందనీయమైన విషయం అని కొనియాడారు.ఒకరి పై ఆధారపడకుండా తామే స్వతహాగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షతో టెంట్ హౌస్ ఏర్పాటు చేసుకోవడం మంచి ఆలోచనకు నిదర్శనమని తెలిపారు.యువకులు టెంట్ హౌస్ అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీసీఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు, పైనంపల్లి మాజీ సర్పంచ్ కుక్కల సామేలు,మండల ఉపాధ్యక్షులు పెద్దపాక వెంకటేశ్వర్లు, తిరుమలాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కమదాన ప్రవీణ్, తిరుమలాపురం మాజీ సర్పంచ్ భూక్య వెంకటేశ్వరరావు, నేలకొండపల్లి మాజీ వార్డ్ నెంబర్ రాంబాబు,అజయ్ తండా మాజీ సర్పంచ్ బానోత్ పార్వతి శంకర్, నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ కనకబండి కనకరాజు, సిపిఐ నాయకులు భైరవునిపల్లి మాజీ సర్పంచ్ కనక బండి సీతారాములు,బోల్లం సత్యనారాయణ,ఏనేపల్లి మాధవకృష్ణ, కనకబండి రమేష్, చంద్ర కాని మధు,తెల్లాకుల వెంకటేశ్వర్లు, చిరువేరి నాగరాజు,పెదపాక ముత్తయ్య, జిడుగు చలపతిరావు, గొల్ల శ్రీనివాసరావు,మాతంగి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జల్లేపల్లి



సూర్యాపేట ,మార్చి 10(వాయిస్ టుడే ప్రతినిధి.): మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీ జల్లేపల్లి వెంకటేశ్వరరావు ని నియమిస్తూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర ఆదేశాల మేరకు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డాక్టర్ శ్రీ కొండా దేవయ్య పటేల్ నియామక పత్రం అందజేశారు. జల్లేపల్లి వెంకటేశ్వరరావు ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్నారు. అదేవిధంగా తెలంగాణ ఫీలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శిగా... సినిమా నిర్మాతగా... ఫైనాన్షియరుగా... నటులుగా ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ఉన్నారు. జిల్లెపల్లి నియామకం పట్ల మున్నూరు కాపు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుల వీరాంజనేయులు, మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## బత్తుల అన్నపూర్ణ కు ఆర్థిక సహాయం

### జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



పాలేరు, మార్చి 10 (వాయిస్ టుడే ): ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన బత్తుల అన్నపూర్ణ ఇటీవల పరాలసిస్ కి గురై,ఖమ్మం లోని ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స పొంది,వరంగల్ క్రాస్ రోడ్ లోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దుష్టికి తేగా సోమావారం వెంటనే స్పందించి భాదితులఇంటికి వెళ్లి పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.వారికి, కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,శేఖర్,అంబేత్కర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలి: రామ్మూర్తి నాయక్



పాలేరు,మార్చి 10(వాయిస్ టుడే )............. కూసుమంచి మండలంలోని లాల్ సింగ్ తండాలో ఆదివారం రాత్రి తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య కూసుమంచి మండల 4 వ మహాసభ జరిగింది.ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఐటీడీఏ భద్రాచలంలో ఉండటం వలన గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఖమ్మం నగరంలో ఐటీడీఏ ను ఏర్పాటు చేసి ట్రై కార్ లోన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంత గిరిజనుల పోడు భూములకు పట్టాలు అందజేయాలని %ప్త్రవశ్రీఅజూఎ% అనంతరం తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు జగన్ మాట్లాడుతూ.. జిల్లాలోని గిరిజనుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి ఎలాంటి సౌకర్యాలు, నిధులు గాని మంజూరు చేయకుండా వదిలేయడంతో తండాలలో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామపంచాయతీ కార్యాలయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక మహాసభల అనంతరం 13 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా భూక్య వీరన్న, ప్రధాన కార్యదర్శిగా మల్సూర్ లు ఎన్నికయ్యారు. మండలంలోని గిరిజనుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. భూక్యా మాల్సురు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, సంఘం మండల నాయకులు భూక్య ప్రసాద్, భూక్య శ్రీకాంత్, భూక్య ప్రశాంత్, ధరావతు మల్సూర్, రాములు నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## భీమదేవరపల్లిలో ముగ్గు పొసే కార్యక్రమం

భీమదేవరపల్లి, మార్చి 10,( వాయిస్ టుడే): భీమదేవరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోసే కార్యక్రమంలో భాగంగా మారుపాటి సుధా,కక్కెర్ల రమాదేవి, టప్పకానా రమ్య, తులసమ్మ, లావణ్య, చీరాల సరూప, చేరాల తిరుపతమ్మ ఇల్లు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాచర్ల సదానందం,డబ్బా శంకర్, మాచర్ల కుమార్ స్వామి, మారుపాటి శ్రీనివాస్ రెడ్డి, చాగంటి వెంకటేశ్వర్లు, వేముల ఐలయ్య, మారుపాటి సింధు, తాళ్లపల్లి సదానందం, ఎలుక పెల్లి ప్రేమలత, పచ్చునూరి కరుణాకర్, సాతూరి నాగరాజు, ఎలుకపెల్లి శ్రీనివాస్, సాతురి వెంకటయ్య,బొల్లంపల్లి శ్యామ్, బొల్లంపల్లి రవీందర్,పోలు తిరుపతి, పోలు వెంకట్రాజం, పోలు రవీందర్, ఎలుకపల్లి సిరియాల, పచ్చునూరి ప్రేమానందం, మిడిదొడ్డి సదానందం, ముజ్జిగ సంపత్, చాగంటి రమేష్, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఏవివి ఇంగ్లీష్ మీడియం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, జామెట్రీ బాక్స్‌ల పంపిణీ

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చ్ 10 : ఏవివి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి (పదవ తరగతి 1986 బ్యాచ్) రాజేశ్వర్ రావు తన జీవితంలో ఇప్పటి వరకు 132 సార్లు మన వరంగల్ లోని ఎంజీఎం బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి ఎంతో మందికి ప్రాణదానం చేయడమే కాకుండా తాను చదువుకున్న పాఠశాలకు ఏదో విధంగా తన సహాయ సహకారాలను అందించాలనే సంకల్పంతో ప్రస్తుతం ఆంగ్ల మాధ్యమంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడు లను మరియు జామెంట్రీ బాక్స్ లను బహూకరించారు. వారి యొక్క దాతృత్వానికి పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం పక్షాన వారికి పాఠశాల ప్రిన్సిపాల్ అబ్బాడి భుజేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు.



## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### ఎస్పీ రాజేశ్ చంద్ర

కామరెడ్డి వాయిస్ టుడే మార్చ్ 10 : కామారెడ్డి: KAMAREDDY SP పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ రాజేశ్ చంద్ర ఆదేశించారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన కామారెడ్డి పట్టణ పోలీసే స్టేషన్ను సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి పనితీరును తెలుసుకున్నారు. నేరాలు జరుగుతున్న తీరు. ఫిర్యాదుదారులతో ప్రవర్తించే విధానాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను, కమాండ్ కంట్రోల్ రూం, సమస్యాత్మక, ముఖ్యమైన ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో మార్చి 10 : మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన గడ్డం సంతోష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గ్రామ యువత బుచ్చంపేట గ్రామ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయగా వెంటనే స్పందించి దాతల ద్వారా వచ్చిన నగదు 22,000/- రూపాయలను సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆయన కూతురు అవని పేరుపై పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్ ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దెల లక్ష్మయ్య, ఉగ్గుమల్ల గణేష్, మండల రమేష్, పిట్టల బాలక్రిష్ణ, ఈసంపెల్లి సురేందర్ బూర్గుల శంకర్, నక్క యాకయ్య, నాగుల సతీష్, పిట్టల సతీష్, బొడ్డు వీరన్న, పన్నాల నాగరాజు, నాగెల్లి పరశురామ్, పల్లె విక్రమ్ పొన్నెబోయిన నగేష్, ఈసంపెల్లి సురేందర్ గ్రామ పెద్దలు తదితరులు పాలోన్నారు.



## విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ..

### టి ఎస్ యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశబోయిన మురళీ కృష్ణ

కోదాడ, నడిగూడెం: మార్చ్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి). సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మండల కేంద్రంలో గల కస్తూర్బా బాలికల పాఠశాలలో టి ఎస్ యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశ బోయిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ సంబంధించిన ప్యాడ్లు ,పెన్నులు, పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మేకల వీరబాబు,కాసాని గోపినాథ్ ,కాసాని వెంకటేష్ ,మేకల వీరేశం , ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పందిటి నవీన్ కుమార్, విద్యార్థి నాయకులు కాసాని వెంకటేష్, మేకల వీరేశం, పుట్టపాక ఉదయ్ యాదవ్ , కొత్తపల్లి అజయ్ , సందీప్ , వాసు పాల్గొన్నారు.



## జిల్లా గెజిటెడ్ అధికారుల కలెక్టర్ క్యాలెండర్ ఆవిష్కరణ

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 10 : జిల్లా గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్ లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం రోజున కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాలికాధికారి రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దయానంద్, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### శ్రీ సిటీలో విషాదశ్చాయలు



పాలేరు, మార్చి 10 (వాయిస్ టుడే )..... ఖమ్మం రూరల్ మండలంలోని బారుగూడెం పంచాయతీ పరిధిలో గల శ్రీ సిటీలో నివాసముంటున్న పిట్టల సుధాకర్-నిర్మల దంపతులకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు మనీష్ హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నారు.నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో తన స్నేహితుడు వివాహానికి మనీష్ శనివారం వెళ్లారు.పెళ్లి వేడుక వద్ద నుంచి తన స్నేహితులతో కలిసి కారులో వెళుతుండగా ఆళ్లగడ్డ వద్ద కారు ప్రమాదానికి గురై మనీష్ (31) అక్కడికక్కడే ఆదివారం రాత్రి మృతి చెందాడు.మృతునికి సంవత్సరం క్రితమే వివాహం జరిగింది.మృతుని తండ్రి సుధాకర్ ఆర్టీసీలో ఎస్ డబ్ల్యూఎఫ్ యూనియన్ లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.మృతదేహం మంగళవారం ఖమ్మంకు చేరుకుంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు.మనీష్ మరణ మార్త విని కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు శ్రీ సిటీ నివాసులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 11 మార్చి 2025

# కన్నుల పండుగగా నారసింహుని కల్యాణము



వాయిస్ టుడే / యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టలో యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి...కొండపైన ప్రధానాలయ పునర్నిర్మాణం అనంతరం మూడోడోసారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి ఆలయ మాడ వీధిలోని ప్రత్యేక కళ్యాణ మండపంలో స్వామిఅమ్మవార్ల తిరు కల్యాణ మహోత్సవం కన్నులపండుగగా జరిగింది... రాత్రి 8.45. గంటలకు ప్రారంభమైన కల్యాణ మహోత్సవం దాదాపు రెండు గంటల పాటు అంగ రంగ వైభవంగా జరిగింది....స్వామివారికి ప్రభుత్వం తరపున తిరు కల్యాణానికి పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.... స్వామివారి కళ్యాణముకు భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో తరలివచ్చారు...దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది....కల్యాణ మండపంలో స్వామిఅమ్మవార్లను అధిష్టింపజేసి కల్యాణ ఘట్టాన్ని ఆరంభించారు అర్చకులు. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, వేదపారాయణాలు, మంగళవాయిద్యాల కరతాళ ధ్వనుల మధ్య ముల్లోకాది దేవతలు చూస్తుండగా నరసింహస్వామివారు లక్ష్మీఅమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు. ఆ సమయంలో ఆలయ ప్రాంగణం "నమో నారసింహ, జై నారసింహ, గోవిందా" నామస్మరణతో మార్మోగింది.స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు వీఐపీలు స్వామివారి వైభవ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు... స్వామిఅమ్మవార్ల కల్యాణ ఘట్టాన్ని తిలకించిన భక్తులు తమ జన్మ ధన్యమైందని భావిస్తూ ఆనందపరవశులైనారు. సమస్త దేవతలు, మహర్షులు, ప్రకృతిలోని ప్రాణకోటి మొత్తం ఈ కల్యాణ వేడుకను తనివితీరా వీక్షించి పరవశించారని వేదపండితులు భక్తులకు ప్రవచించారు. లోక కల్యాణం, జగత్ రక్షణ కోసం స్వామివారు లక్ష్మీదేవి మెడలో మంగళసూత్రధారణ గావించారని, స్వామివారి కరుణాకటాక్షములు అమ్మవారితో పాటు సమస్త లోకాలు సంతరిస్తాయని అర్చకులు వివరించారు....

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి...తొమ్మిదో రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి దివ్య విమాన రథోత్సవం వేడుక అంబరాన్నంటాయి... కొండపైన ప్రధాన ఆలయం వద్ద ఆలయ తిరు మాడ వీధుల్లో శాస్త్రోక్తంగా రథోత్సవ తంతును నిర్వహించారు అర్చకులు... ఆలయ పునర్నిర్మాణం అనంతరం మూడోవసారి రథోత్సవ ఘట్టాన్ని కొండ పై నిర్వహించడంతో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.

లక్ష్మీసమేతుడై దివ్య విమాన రథంలో ఆశీనులై ఆలయ తిరు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను తన్మయపరిచారు....



వేదమంత్రాలు, వేద పారాయణాలు, అర్చకుల మంత్రోచ్ఛారణలు, సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాలు, సంగీత,సాహిత్య కార్యక్రమల హోరులో రథోత్సవ ఘట్టం కన్నుల పండువగా సాగింది... లోకకల్యాణం కోసం లక్ష్మీదేవిని పెండ్లాడిన నృసింహుడి జంటను దివ్య విమాన రథోత్సవం లో చూడటానికి స్థానికులు,భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడి నెలకొంది...దివ్య విమాన రథం లో ఆశీనులై ఊరేగుతూ లక్ష్మీ నరసింహుడిని చూసి భక్తులు ఆనందపరవశం చెందారు....రథోత్సవ ఊరేగింపులో పెద్దఎత్తున పాల్గొన్న యువకులు తమదైన శైలిలో నృత్యాలు,డ్యాన్సులు చేస్తూ సంబరాలు చేసుకున్నారు...లక్ష్మీ నరసింహుడు రాథోత్సవం లో ఊరేగుతున్నంత సేపు భక్తుల జయజయ ధ్వానాలతో ఆలయ తిరు మాడ వీధులు మార్మోగాయి. "యాదగిరివాసా గోవిందా..లక్ష్మీ నృసింహ గోవిందా" అనే నామస్మరణతో కొండ పై ఆలయ తిరువీధులు పెక్కటిల్లాయి...

మరోవైపు రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా రాచకొండ సీపీ ఆదేశాల మేరకు పర్యవేక్షణలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో రథోత్సవ ప్రచార రథం ఊరేగింపు మహాఘట్టం ప్రశాంతంగా ముగిసింది. భారీ బందోబస్తు నడుమ ప్రచార రథం ఊరేగింపు వేడుక ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, ఆలయ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. తమకు సహకరించిన స్థానికులకు, భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు పోలీసులు...

## కాకిరాల దుర్గ భవానికి ఏపీజే అబ్దుల్ కలాం పరిశోధన అవార్డు



వాయిస్ టుడే తొర్రూర్ మార్చి 10 : మండలంలోని సోమారం గ్రామానికి చెందిన కాకిరాల దుర్గాభవాని ప్రతిష్టాత్మక తమిళనాడులోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నుండి ఏపీజే అబ్దుల్ కలాం పరిశోధన అవార్డును అందుకున్నారు. దుర్గ భవాని చేస్తున్న పరిశోధన ప్రయత్నాల్లో భాగంగా ఈ అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. నా పరిశోధనను గుర్తించి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ గుర్తింపు కేవలం ఒక విజయం మాత్రమే కాదు ఎస్ఆర్ఎం లోని నిర్వహణ అధ్యాపకుల మరియు తోటి పరిశోధకులు నుండి ప్రేరణ మరియు మద్దతు ప్రోత్సానికి నిదర్శనమని అన్నారు. యూనివర్సిటీ అధ్యాపక బృందం అందించిన అమూల్యమైన మార్గదర్శకత్వం వనరులు మరియు అవకాశాలు అందించకపోతే ఈ అవార్డు సాధ్యం అయ్యేది కాదు అని పరిశోధన నైపుణ్యం మరియు ఆవిష్కరణలను పెంపొందించడంలో వారి నిబద్ధతకు ధన్యవాదాలు తెలిపారు. నేను సాగిస్తున్న పరిశోధనలు నా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నప్పుడు జ్ఞానం మరియు శాస్త్రీయ పురోగతి ద్వారా భారతదేశాన్ని శక్తివంతం చేయాలని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నుండి నేను ప్రేరణ పొందాను అని ఈ అవార్డు విద్య మరియు శాస్త్రీయ సమాజానికి అర్థవంతంగా దోహదపడాలనే నా సంకల్పాన్ని బలపరుస్తారని అన్నారు. ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయ మరియు నిరంతర ప్రేరణకు మూలంగా ఉన్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభావంతులను గుర్తించి నిర్వహించిన మండలవాసి దుర్గ భవాని పరిశోధనలను గుర్తించిన ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు ప్రధానం చేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, రానున్న రోజుల్లో పరిశోధనలు నిర్వహించేందుకు ఈ పురస్కారం దోహదపడుతుందని ఆమె తెలిపారు. దుర్గ భవాని తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ వరంగల్ కాకిరాల హరిప్రసాద్ కుమార్తె.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ చైర్మన్

వాయిస్ టుడే తొర్రూర్ మార్చి 10 : తొర్రూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలేపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల ప్రవీణ్ వెన్నెల ను తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి సోమవారం పోలేపల్లి గ్రామంలో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, చర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, వాసురెడ్డి, ఎర్రమల శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన జాహ్నవి నృత్య ప్రదర్శన

వాయిస్ టుడే తొర్రూరు మార్చి 10: తొర్రూరు వాసి జాహ్నవి పేరిణి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకుంది. తాజాగా హనుమకొండలో జరిగిన గన్నూరు ప్రసాద్ శిలాక్షర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో భాగంగా జాహ్నవి నృత్య ప్రదర్శన చేసింది. కళాభిమానుల నడుమ ప్రదర్శించిన పేరిణి సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది. విద్యార్థి నృత్య ప్రదర్శనను తిలకించిన జాతీయ సాహిత్య పరిషత్ పూర్వ అధ్యక్షులు కసిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్తిని ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేటితరం విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నేర్చుకోవడం అవసరమని, భారతీయ సంస్కృతిలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. జాహ్నవి మాస్టర్ రాజేందర్ వద్ద పేరిణి నృత్య శిక్షణ పొందింది.జాహ్నవి గతంలో రవీంద్ర భారతి, భద్రాచలంలో నృత్య ప్రదర్శనలు ఇచ్చి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించింది. ఎన్ఎస్ఎన్ కళాక్షేత్రం నృత్య పోటీల్లో పాల్గొని నాట్యం మయూరి పురస్కారాన్ని దక్కించుకుంది.




## లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా

వాయిస్ టుడే/యాదగిరి గుట్ట : దార్మిక సాహిత్య సంగీత సభలో శ్రీ గాయత్రి మహిళా భజన మండలి అధ్యక్షురాలు రచ్చ లక్ష్మీబాయి అధ్వర్యంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి భజనలు చేయడం జరిగింది . సంగీత సభ నిర్వాహకులు ప్రశంసించి సన్మానం చేసి స్వామీ వారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో చిన్నం భవాని, వంగరి చంద్రకళ, రచ్చ హేమలత బత్తిని వినోద ఎక్కలదేవి నీరజ రచ్చ స్వరూప రాణి ముదిగొండ జ్యోతి కోట సత్యవాణి నల్ల ఉమా రాణి కైరంకొండ రమాదేవి కైరంకొండ లక్ష్మి దండే శశిరేఖ గంజి భాగ్యశ్రీ భోనగిరి పద్మ పుల్గం తులసీదాస్ ఆరె నాగమణి పుల్గం స్వప్న శ్రీరాం శ్యామల పాల్గొన్నారు.

## కుంగ్ ఫు,కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా .మార్చి-10వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయ కుంగ్ ఫు కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారు. ఈనెల తొమ్మిది న పెద్దపల్లి లో జరిగిన మొదటి జాతీయస్థాయి కుంగ్ ఫు, కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు కట విభాగంలో జి హర్షవర్ధన్, జై శ్రీహస్, ఏ తరుణ్, ఏ విశ్వాస్ బంగారు పథకాలు సాధించగా స్పారింగ్, కట విభాగంలో ఎస్ సృజన్, సిహెచ్ సాయి మణిదీప్, కె మైత్ర వరుణ్, ఎం సంచిత్, రజత పథకాలు సాధించారు. ఎల్ రామ్ చరణ్, పి అభిరామ్, వి శ్రేయాన్ కటా విభాగంలో కాంస్య పథకాలు సాధించారు.

## భావిభారత భవిష్యత్తుకు చదివే ఒక ఆయుధం!

### యువ సంకల్ప ఫౌండేషన్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మార్చి-10వాయిస్ టుడేబీ సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్, పెన్నులను అందించడం జరిగింది.సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి,కనుకుల,రేగడి మద్దికుంట గ్రామాలలో ఉన్న జడ్పీ.పి.ఎస్.ఎస్ హై స్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ పరీక్ష ప్యాడ్స్ పెన్నులను అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హాజరై మాట్లాడుతూ ఈ యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాలా కార్యక్రమాలు చేస్తున్నారని అందులో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేయడం చాలా అభినందనియమని ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు అంటేనే నిరుపేద విద్యార్థులు చదువుకుంటారని వారికి ప్రోత్సాహం ఇవ్వడం చాలా గొప్ప విషయమని అన్నారు. అనంతరం తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ పరీక్ష ప్యాడ్స్ తీసుకునే విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి మనం పదిమందికి ఇలాగే సాయ సహకారాలు అందించాలని మా ఫౌండేషన్ ముఖ్య లక్ష్యమని సేవే మార్గం సేవే లక్ష్యంగా ఈ యువ సంకల్ప ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని గత ఇరవై ఆరు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ సభ్యులు ఎలగందుల మల్లేశం, తూడి రామస్వామి, రమేష్,పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కే,లింగయ్య, వై, రాధ స్వామి, యం ఉమ రాణి, సిహెచ్ శ్రీగిరి తిరుపతి .శ్రీనివాస్,ఆర్ ప్రవీణ్ కుమార్ తదిరులు పాల్గొన్నారు..





యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి...పదవ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా పూర్ణాహుతి,చక్ర తీర్థం నిర్వహించారు అర్చకులు...లక్ష్మీ సమేత నరసింహుడిని ఆలయ నుండి కొండపైన విష్ణు పుష్కరిణి వరకు సేవ పై తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు...పూజల అనంతరం విష్ణు పుష్కరిణిలో చక్రస్నాన ఘట్టం అర్చకులు శా స్త్రోక్తముగా నిర్వహించారు.. కొండపై విష్ణు పుష్కరణి లో చక్రస్థాన ఘట్టం ముగిసిన అనంతరం, భక్తుల సౌకర్యార్థమై కొండ కింద నూతనంగా నిర్మించిన లక్ష్మీ పుష్కరిణిలో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు చక్రతీర్థ స్థానాలు ఆచరించారు.. ఆ విధంగా చక్రతీర్థ స్థానం ముగిసింది. అలాగే ఈనెల 1వ తేదీన స్వస్తివాచనం తో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు రేపటి 11వ తేదీన అష్టోత్తర శత ఘటాభిషేకం తో ముగియనున్నాయి....

# వికలాంగులకు రాజకీయాలలో ప్రాధాన్యత కల్పించాలి

**అన్ని సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.**

**వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు పెంచాలి.**

**నవతెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం అధ్యక్షులు ఎండి అజీమ్**



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చ్ 10 : నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు వరంగల్ లోని గోవిందరాజుల గుట్ట వద్ద విలేకరుల సమావేశన్ని నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 60 శాతం పోలింగ్ జరిగితే దాదాపు మూడు కోట్ల ఓట్లు పోల్ అవుతున్నాయని,దీనిలో దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 20 లక్షల పైన వికలాంగుల ఓట్లు ఉన్నాయనీ,అంటే కుటుంబ సభ్యులతో కలిపితే వికలాంగుల ఓట్లు 80 లక్షల పైన ఓట్లు ఉంటాయని. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటులో వికలాంగుల ఓట్లు ఎంత ప్రాధాన్యత ఉందో గుర్తించాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు 8 వేల వికలాంగుల ఓట్లు ఉంటాయన్నారు.

నీ శరీరంలో ఏదో ఒక లోపం ఉండడం వల్ల వికలాంగులుగా పిలవడం జరుగుతుంది. కానీ వికలాంగులు వేసే ఓటులో ఎటువంటి లోపం లేదని గుర్తించాలన్నారు. వికలాంగులు వేసే ఓటు సాధారణ వ్యక్తులు వేసే ఓటుతో సమానం కావున వికలాంగుల ఓటు బ్యాంకును గుర్తించి వికలాంగులకు రాజకీయలో రిజర్వేషన్ కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను ఈ సందర్భంగా కోరడం జరుగుతుందనీ అన్నారు అంతేకాకుండా నామినేటెడ్ పదవులలో మరియు కార్పొరేటర్ల లో సర్పంచులలో వార్డ్ నెంబర్ లో ఎంపీటీసీలు జడ్పీటీసీలలో ఎమ్మెల్సీ లలో అన్ని రాజకీయ రంగాలలో వికలాంగులకు అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలలో వికలాంగులకు కచ్చితంగా ఐదు శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలన్నారు అదేవిధంగా 2016 వికలాంగుల చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తూ వికలాంగుల చట్టం గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ నూతనంగా ప్రవేశపెడుతున్న శ్రీ శక్తి పథకంలో వికలాంగుల మహిళలకు అవకాశం కల్పించాలని అంతేకాకుండా నిరుద్యోగ వికలాంగుల అభివృద్ధికి ప్రభుత్వము ప్రత్యేక సబ్సిడీ రుణాలను ఏర్పాటు చేయాలని మరియు పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందుటకు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని మరియు అన్ని సంక్షేమ పథకాలలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగింది. అదేవిధంగా వికలాంగుల పెన్షన్ వెంటనే 6000 రూపాయలకు పెంచాలని మనవి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు సభ్యులు పుప్పాల రమేష్, బైల గోపి మొదలగు వారు పాల్గొన్నారు.